గురువారం 1 ఆగస్టు 2024
https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



## వయనాడ్ విలయ మృతులు 163

కొనసాగుతున్న సహాయ చర్యలు

- వివరాలు 15 లో..

## గనుల్లో ఐదేళ్ల దోపిడీ వెలికితీయండి

### మైనింగ్‌శాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు ఆదేశం



- ఇసుక, సిలికా, క్వార్ట్జ్ తవ్వకాల్లో అక్రమాలపై ఆధారాలు పక్కాగా సేకరించండి
- ఉచిత ఇసుక పాలసీకి కట్టుబడి ఉన్నాం
- రవాణా భారం తగ్గించే అంశంపై దృష్టి
- రీచ్ నుంచి నేరుగా వినియోగదారుడికి అందించడంపై కసరత్తు
- 2014-19 మధ్య మైనింగ్ ఆదాయంలో 24 శాతం వృద్ధి
- గత ప్రభుత్వ హయాంలో 7 శాతానికి పడిపోయింది
- గనుల శాఖలో అస్తవ్యస్థ విధానాలు, అవినీతి వల్ల రూ.9,750 కోట్లు నష్టం

3 లో

## లక్ష్యం.. పెట్టుబడులే!



- వంద రోజుల్లో 5 నూతన పాలసీలు
- 4 ప్రాంతాల్లో కొత్త ఇండస్ట్రియల్ క్లస్టర్లు
- పరిశ్రమలకు మరిన్ని ప్రోత్సాహకాలు
- మరలిపోయిన ఇన్వెస్టర్లతో సంప్రదింపులు
- మల్లవల్లి వాడలో భూ ధరల తగ్గింపుపై యోచన
- పరిశ్రమల శాఖను సమీక్షించిన సీఎం చంద్రబాబు

2 లో

## పొలిటికల్ పెన్‌కౌంటర్



అసెంబ్లీకి వెళ్లేందుకు భయపడుతున్న జగన్.. తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో తనను కలిసిన పార్టీ శ్రేణులకు అధైర్యం వద్దంటూ చెప్పడం విడ్డూరం. గద్దెపై ఉన్నపుడు కార్యకర్తలను దగ్గరకు రానివ్వని జగన్ -కూటమి సర్కారుపై కలిసికట్టుగా పోరాడదామని చెప్పడం మరీ విడ్డూరం!!

అసెంబ్లీకి వచ్చేందుకు
అదురుతున్న జగనా..!
అధైర్యం వలదంటూ..
నువ్వు చెప్ప తగునా!!

నిన్ను చూసి రెచ్చినారు
ఫ్యానుపార్టీ పోరగాళ్లు..!
దిక్కులేని నిన్ను చూసి
వణుకుతుండె వాళ్ల కాళ్లు!

తాడేపల్లి కొంపలోన
పెయిడ్‌బ్యాచ్ కోలాటం....!
అరచేతులు కాలినంక
ఇంకెందుకు ఆరాటం!!

గద్దెమీద ఉన్ననాడు
ముసుగేస్తివి పరదాలు!
చీకట్లో మునిగినాక..
వెతకగలవ వెలుగులు!!

-మహాదేవ

## అబద్ధాల పత్రిక, టీవీపై చట్టపరంగా చర్యలు

### స్పష్టం చేసిన మంత్రి పార్థసారథి



- ఆరోగ్యశ్రీ పై తప్పుడు రాతలు
- జగన్‌కు దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలి
- బిల్లులు కట్టకపోవడంతో నాడు ఆసుపత్రులు ఆరోగ్యశ్రీని నిలిపేశాయి
- పేదలకు వైద్యం అందకుండా చేసిన చేతగాని పాలన జగన్‌ది
- జగన్ అసమర్థత వల్లే అప్పుల ఊబిలో రాష్ట్రం

5 లో

## వంద రోజుల్లో స్నేహపూర్వక పారిశ్రామిక విధానం

### రాష్ట్ర పారిశ్రామిక మంత్రి టీజీ భరత్ వెల్లడి

- రూ.75 వేల కోట్ల పెట్టుబడితో రాష్ట్రానికి బీపీసీఎల్ రిఫైనరీ
- కృష్ణపట్నంలో విన్‌ఫాస్ట్ సంస్థ బ్యాటరీల పరిశ్రమ
- కొత్తగా నాలుగు పారిశ్రామిక క్లస్టర్లు
- ఎంఎస్ఎంఈల ప్రోత్సాహకాలు చెల్లిస్తాం

3 లో

## భూమి లాగేసుకుని, చంపి కాలువలో పడేస్తామని బెదిరింపులు

- స్వీకరించిన మంత్రి పార్థసారథి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యురాలు సీతారామలక్ష్మి

- వివరాలు 5 లో..

## ఓట్ ఆన్ అకౌంట్ ఆర్డినెన్స్ జారీ

నాలుగు నెలలకు రూ.1.30 లక్షల బడ్జెట్

- వివరాలు 8 లో..

ప్రజలు, కార్యకర్తల నుండి

## నిత్యం వినతుల స్వీకరణ

- టీడీపీ కేంద్ర కార్యాలయంలోనే మంత్రులు, నేతలు
- నేటి నుంచి 14 వరకు అందుబాటులో ఉండేవారి జాబితా విడుదల

4

## పోలీస్ వ్యవస్థలో భారీ ప్రక్షాళన

- 57 మంది జగన్ భక్త డీఎస్పీలకు నో పోస్టింగ్
- రాష్ట్రవ్యాప్తంగా 96 మంది బదిలీ

8

## పిన్నెల్లికి మరోసారి చుక్కెదురు

బెయిల్ నిరాకరించిన జిల్లా కోర్టు

7

ఆఫీసుకు రాకుండానే

## లక్షల్లో జీతాలు

- ఏపీ ఫుడ్ కమిషన్‌ను వర్క్ ఫ్రమ్ హోమ్‌గా మార్చేసిన చైర్మన్, సభ్యులు
- ప్రజాధనంతో జీతం.. వైసీపీకి చైర్మన్ ప్రచారం
- టీడీపీ నేత విజయ్‌కుమార్ ధ్వజం



8

చైతన్యరథం

# లక్ష్యం.. పెట్టుబడులే!

- వంద రోజుల్లో 5 నూతన పాలసీలు
- 4 ప్రాంతాల్లో కొత్త ఇండస్ట్రియల్ క్లస్టర్లు
- పరిశ్రమలకు మరిన్ని ప్రోత్సాహకాలు
- మరలిపోయిన ఇన్వెస్టర్లతో సంప్రదింపులు
- మల్లవల్లి వాడలో భూ ధరల తగ్గింపుపై యోచన
- పరిశ్రమల శాఖను సమీక్షించిన సీఎం చంద్రబాబు



అమరావతి (చైతన్య రథం): వచ్చే 100 రోజుల్లో కొత్తగా 5 పాలసీలు రూపొందించాలని పరిశ్రమల శాఖ అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. కొత్త ఇండస్ట్రీయల్ పాలసీ, ఎంఎస్ఎంఇ పాలసీ, ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ, ఎలక్ట్రానిక్, ఐటీ అండ్ క్లౌడ్ పాలసీ, టెక్స్టైల్ పాలసీలు తేవాలన్నారు. అత్యుత్తమ పాలసీలద్వారా పెట్టుబడుల ఆకర్షణకు అనువైన వాతావరణం కల్పించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటు, తీసుకు రావాల్సిన కొత్త పాలసీలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సంబంధిత శాఖ అధికారులతో గురువారం విస్తృత సమీక్ష నిర్వహించారు. గత పదేళ్లలో పెట్టుబడుల కోసం వివిధ సందర్భాల్లో చేసుకున్న ఒప్పందాలు, వాటి ప్రస్తుత పరిస్థితిపై అధికారులను ఆరా తీశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ కొత్త పాలసీలు రూపొందించే సమయంలో -రాష్ట్రాన్ని గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ ఎనర్జీ హబ్‌గా చెయ్యాలనే లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకోవాలన్నారు. అదేవిధంగా కొత్తగా నాలుగు పారిశ్రామిక క్లస్టర్లపై ప్రతిపాదనలు సిద్ధంచేసి కేంద్ర అనుమతులు పొందాలని సీఎం సూచించారు. కుప్పం, మూలపేట, చిలమత్తూరు, దొనకొండ లేదా పామూరులో కొత్త క్లస్టర్లు ఏర్పాటు చేయాలని.. ఈమేరకు ప్రక్రియ ప్రారంభించాలని సీఎం ఆదేశించారు. ఆయా క్లస్టర్లలో ఎలక్ట్రానిక్స్, ఫార్మా, ఫుడ్ ప్రాసెసింగ్, హార్డ్ వేర్ సంస్థల ఏర్పాటుకు కృషి చేయాలని ఆదేశించారు. అలాగే కృష్ణపట్నం, నక్కపల్లి, ఓర్వకల్లు, కొప్పర్తి నోడ్స్ ప్రోగ్రస్‌పై చర్చించారు. నక్కపల్లిలో రూ.11,542 కోట్లతో ఏర్పాటు చేసే బల్క్ డ్రగ్ పార్క్, రూ.60 వేల కోట్లతో ఏర్పాటయ్యే ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రొజన్ హబ్, ప్రస్తుతం చర్చలు జరుపుతున్న బీపీసీఎల్ ప్రాజెక్టుల స్థితిగతులపై అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్షించారు.

గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రూ.16 లక్షల కోట్ల పెట్టుబడులపై ఒప్పందాలు చేసుకోగా... తరువాత వచ్చిన ప్రభుత్వం అనుసరించిన విధానాల కారణంగా పారిశ్రామికవేత్తలు వెనక్కి వెళ్లిపోయారని సీఎం అన్నారు. పారిశ్రామికవేత్తలను ఇబ్బందులు పెట్టడం, రాజకీయ వేధింపులకు గురిచేయడంతో కంపెనీలు పెట్టుబడుల ఒప్పందాలను రద్దు చేసుకున్నాయని... కొత్త కంపెనీలు కూడా రాలేదని సీఎం వ్యాఖ్యానించారు. మళ్లీ పారిశ్రామికవేత్తల్లో నమ్మకం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. పారిశ్రామిక అవసరాల కోసం తీసుకున్న భూములను ఇతర అవసరాలకూ వినియోగించారని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి అధికారులు తీసుకొచ్చారు. వివిధ ప్రాంతాల్లో పరిశ్రమల కోసం సేకరించిన భూముల్లో 1,382 ఎకరాలను ఇళ్ల పట్టాలకు తీసుకున్నారని అధికారులు తెలిపారు. పేదలకు ఇళ్లు ఇచ్చేందుకు అవసరమైన స్థలం సేకరించి ఇవ్వాల్సి ఉన్నా... పరిశ్రమలకు ఇచ్చే స్థలాలు ఇచ్చేశారని వివరించారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో పరిశ్రమలకు 66 శాతం ప్రోత్సాహకాలు కల్పిస్తే... వైసీపీ హయాంలో 34 శాతం మాత్రమే ఇచ్చారని వివరించారు. దీనిపై సీఎం చంద్రబాబు స్పందిస్తూ.. పారిశ్రామిక ప్రోత్సాహకాలిచ్చే అంశాన్ని పరిశీలిద్దామన్నారు. తద్వారా పెట్టుబడులకు ఆస్కారం ఏర్పడుతుందని అభిప్రాయపడ్డారు.

2014 -2019 కాలంలో 64 ఇండస్ట్రియల్ పార్కుల ద్వారా 14,125 ఎకరాలు అందుబాటులోకి తెస్తే.... 2019 -2024 మధ్య కేవలం 31 పార్కులు అందుబాటులోకి తెచ్చారన్నారు. ఇలాంటి పరిణామాలతో పారిశ్రమికవేత్తలు, పెట్టుబడిదారులు నమ్మకం కోల్పోయారని సీఎం వ్యాఖ్యానించారు. నాడు ఒప్పందాలు చేసుకుని వైసీపీ ప్రభుత్వ విధానాల కారణంగా వెనక్కిమళ్లిన వారితో సంప్రదింపులు జరపాలని, అవసరమైతే తానూ మాట్లాడుతానని ముఖ్యమంత్రి అన్నారు. ఇప్పటికే పనులు ప్రారంభించిన ప్రాజెక్టులను వేగవంతం చేయాలని సీఎం సూచించారు. తద్వారా ఏడాదికాలంలో లక్ష కోట్ల పెట్టుబడులకు సంబంధించిన ప్రాజెక్టులు పూర్తి చేసి 1,36,260 మందికి ఉపాధి కల్పించాలని సూచించారు. ఉమ్మడి కృష్ణాజిల్లా మల్లవల్లి పారిశ్రామిక వాడలో భూముల రేట్లు తగ్గించి...పెట్టుబడులకు ఊతమివ్వాలని సీఎం ఆదేశించారు. వైసీపీ ప్రభుత్వం దీన్ని పూర్తిగా వివాదాల్లోకి నెట్టేసి నిర్వీర్యం చేసిందని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు.

---

### గత ప్రభుత్వంలో జరిగిన భూ కుంభకోణంపై

## సమగ్ర విచారణ జరిపించండి

- సీపీఐ నేతలపై గత ప్రభుత్వం బనాయించిన కేసులను ఎత్తేయండి
- సీఎం చంద్రబాబుకు సీపీఐ నేతల వినతి



అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో గత ప్రభుత్వ హయాంలో జరిగిన భూ కుంభకోణాలపై సమగ్ర విచారణ చేయాలని సీఎం చంద్రబాబుని సీపీఐ నేతలు కోరారు. ఒక్క కడప జిల్లాలోనే వేలాది ఎకరాల కబ్జాకు గురయ్యాయని సీఎం దృష్టికి తీసుకొచ్చారు. మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఫైళ్ల దహనంపై విచారణ జరిపించాలని కోరారు. మూడు రాజధానుల పేరిట విశాఖపట్నం, విజయ నగరం, ప్రకాశం జిల్లాల్లో వేలాది ఎకరాలు అన్యాక్రాంతం చేశారని వివరించారు. పేద, సామాన్య, మధ్యతరగతి వర్గాల ప్రజ లను బెదిరించి గత పాలకులు భూములు కాజే శారని ఫిర్యాదు చేశారు. భూములు కోల్పోయిన వారికి న్యాయం చేయాలని, భూ కుంభకోణానికి పాల్పడినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. గురువారం వెలగపూడి సచివాలయంలో సీఎం చంద్రబాబు నాయుడిని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ, రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, నేతలు ముప్పాళ్ల నాగేశ్వరరావు, అక్కినేని వనజ, జల్లి విల్సన్, జేవీఎస్ఎన్ మూర్తి, ఓబులేసు కలిసి పలు అంశాలపై వినతిపత్రం అందించారు.

అమరావతి, పోలవరం నిర్మాణం, విద్యుత్, ఆర్టీసీ ఛార్జీల భారాలు, విభజన హామీల అమలు, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడినందుకు సీపీఐ నేతలు, అనుబంధ సంఘాల నేతలపై గత ప్రభుత్వం కేసులు బనాయించిందని, వాటిని ఎత్తివేయాలని విజ్ఞప్తి చేశారు. పోలవరం ప్రాజెక్టును సాధ్యమైనంత త్వరగా పూర్తిచేయాలని, నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. పోలవరాన్ని మొదటి దశకే పరిమితం చేయాలనే నిర్ణయాన్ని గత ప్రభుత్వం సమర్థించడం విచారకరమని, 45.72 మీటర్ల ఎత్తులోనే నిర్మాణం జరగాలని కోరారు. ఎన్నో త్యాగాల ఫలితంగా ఏర్పడిన విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటుపరం కాకుండా చూడాలని కోరారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు సీపీఐ నేత నారాయణ మధ్య కాలేజీ రోజులపై ఆసక్తికరమైన చర్చ జరిగింది. నాడు చేసిన రాజకీయ పోరాటాలు, విద్యార్థి రాజకీయాలను నెమరువేసుకుని కాసేపు ఉల్లాసంగా గడిపారు.

---

## రెండవ రోజు కొనసాగిన పయ్యావుల "ప్రజాదర్బార్"

### సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని సూచన

అనంతపురం (చైతన్యరథం): రాష్ట్ర ఆర్థిక మరియు ప్రణాళిక,వాణిజ్య పన్ను లు,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ వరుసగా రెండవ రోజు "ప్రజాదర్బార్"కార్యక్రమాన్ని నిర్వ హించారు. బుధవారం అనంతపురం ఆర్.అండ్.బి అతిథి గృహంలో మంత్రి పయ్యావుల కేశవ్ ప్రజలు, నాయకుల నుంచి అర్జీలను స్వీకరించారు. ఇందు లో భాగంగా ప్రజలసమస్యలను మంత్రి క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. సమ స్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసు కుంటామని ప్రజలకు మంత్రి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ... గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు ఆధ్వర్యంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్ద పీట వేస్తోందన్నారు. ప్రజాదర్బార్ నిర్వ హించడం ద్వారా ప్రజల సమస్యల ను నేరుగా తెలుసుకునే అవకాశం ఉంటుందనే ఈ కార్యక్రమాన్ని నిర్వహి స్తున్నామన్నారు. ప్రజాదర్బార్‌లో వచ్చిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేం దుకు అధికారులు కృషి చేయాలని మంత్రి సూచించారు. తక్షణమే సమస్య ల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించా లన్నారు. ఈ కార్యక్రమంలో వివిధశాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు నాయ కులు పాల్గొన్నారు.



# గనుల్లో ఐదేళ్ల దోపిడీ వెలికితీయండి

## మైనింగ్‌శాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు ఆదేశం

- ఇసుక, సిలికా, క్వార్ట్జ్ తవ్వకాల్లో అక్రమాలపై ఆధారాలు పక్కాగా సేకరించండి
- ఉచిత ఇసుక పాలసీకి కట్టుబడి ఉన్నాం
- రవాణా భారం తగ్గించే అంశంపై దృష్టి
- రీచ్ నుంచి నేరుగా వినియోగదారుడికి అందించడంపై కసరత్తు
- 2014-19 మధ్య మైనింగ్ ఆదాయంలో 24 శాతం వృద్ధి
- గత ప్రభుత్వ హయాంలో 7 శాతానికి పడిపోయింది
- గనుల శాఖలో అస్తవ్యస్థ విధానాలు, అవినీతి వల్ల రూ.9,750 కోట్లు నష్టం



అమరావతి(చైతన్యరథం): మైనింగ్ విభాగంలో గత ప్రభుత్వ ఐదేళ్ల అక్రమాలను పూర్తిస్థాయిలో వెలికి తీయాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. మైనింగ్ శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం సమీక్షించారు. గత 5 ఏళ్లలో మైనింగ్ శాఖ కార్యకలాపాలు, ఆదాయ వ్యవహారాలపై వివరాలు తెలుసుకున్నారు. మైనింగ్ శాఖ ఆదాయంలో 2014-19 మధ్య 24 శాతం వృద్ధి సాధించగా, 2019-24మధ్య 7శాతానికి పడిపోయిందని అధికారులు వివరించారు. మైనింగ్‌లో అస్తవ్యస్థ విధానాలు, అక్రమాల వల్ల ప్రభుత్వం రూ.9,750 కోట్ల ఆదాయం నష్టపోయిందని వివరించారు. 5 ఏళ్ల కాలంలో ఇసుక తవ్వకాల్లో ప్రైవేటు ఏజెన్సీలతో ఒప్పందాలు, తద్వారా జరిగిన అక్రమాలు, ప్రభుత్వానికి జరిగిన నష్టంపైనా సీఎం సమీక్షించారు. ఇసుక తవ్వకాల్లో ఒప్పందాల ప్రకారం ప్రైవేటు ఏజెన్సీలు ప్రభుత్వానికి రూ.1,025 కోట్లు చెల్లించలేదనే విషయాన్ని సీఎం దృష్టికి అధికారులు తీసుకొచ్చారు. దీనిపై కేసులు నమోదు చేశామని తెలిపారు. మైనింగ్‌లో గత ప్రభుత్వ అక్రమాలను పూర్తిగా తవ్వితీయాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఇసుక, సిలికా, క్వార్ట్జ్ తవ్వకాల్లో అక్రమాలపై ఆధారాలు పక్కాగా సేకరించాలని సూచించారు.

### ఉచిత ఇసుక పాలసీకి కట్టుబడి ఉన్నాం...

ఎన్నికల సమయంలో చెప్పినట్లుగానే ఉచిత ఇసుక పాలసీకి ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. తవ్వకం ఖర్చులు, సీనరేజ్, రవాణా చార్జీలు చెల్లించి ఇసుక తీసుకెళ్లొచ్చనేదే తమ విధానమని పేర్కొన్నారు. రవాణా ఖర్చుల కారణంగా కొన్ని చోట్ల అనుకున్నంత తక్కువ మొత్తానికి ఇసుక దొరకని అంశంపైనా సీఎం ప్రత్యేకంగా చర్చించారు. తవ్వకం, రవాణా ఖర్చులు భారం కాకుండా కొత్తగా ఏయే విధానాలు అవలంబించవచ్చు అనే అంశంపై అధికారులతో చర్చించారు. అవసరం ఉన్నవారు రీచ్ నుంచే నేరుగా ఇసుక తీసుకువెళ్లగలిగితే భారం ఉండదని అన్నారు. కొత్త ఆలోచనలు, ప్రతిపాదనలతో రావాలని అధికారులకు సూచించారు. వినియోగదారులకు ఇసుక భారం కాకుండా చూడాల్సిందేనని సీఎం స్పష్టం చేశారు. గ్రామ సచివాలయాలు, పంచాయతీ కార్యాలయ సిబ్బంది ద్వారా ఇసుక పాలసీ అమలుపై ఉన్న అవకాశాలను పరిశీలించాలన్నారు. ప్రభుత్వం ఇసుక నుంచి ఎటువంటి ఆదాయం ఆశించడం లేదని, అక్రమాలు జరగకుండా వినియోగదారులకు ఇసుక చేర్చేందుకు అవసరమైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయటం మాత్రమే ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. ముఖ్యంగా సామాన్యుల ఇళ్ల నిర్మాణాలకు ఇబ్బందులు కలిగించవద్దని సూచించారు. పట్టా స్థలాల్లో సీనరేజ్ చెల్లించి ఇసుక అమ్ముకునే అవకాశం కల్పిద్దామన్న అధికారుల సూచనలకు సీఎం ఆమోదం తెలిపారు. కొన్ని చోట్ల టన్ను రూ.150లకే లభిస్తున్నా...కొన్ని చోట్ల స్టాక్ పాయింట్ల వద్ద అదే ధరకు లభించడం లేదని, దూర ప్రాంతాల నుంచి రవాణా చేయడం వల్లనే ఈ సమస్య ఉందని అధికారులు తెలిపారు. నేరుగా రీచ్ నుంచి వినియోగదారుడికి ఇసుక చేరే విధానాలపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సీఎం సూచించారు. ప్రస్తుత సీజన్లో కొరత లేకపోయినా...ధర విషయంలో అక్కడక్కడా ఉన్న ఇబ్బందులు పరిష్కారం కావాలని సీఎం అన్నారు. రోజుకు 45 వేల మెట్రిక్ టన్నుల ఇసుక ప్రస్తుతం సరఫరా అవుతోందని అధికారులు తెలిపారు. ఏపీఎండీసీ ద్వారా ఈ ఏడాది అదనంగా రూ.500 కోట్ల ఆదాయం లక్ష్యంగా పెట్టుకున్నట్లు అధికారులు తెలిపారు. రాష్ట్రంలో లభ్యమవుతున్న ఖనిజాల ద్వారా వాల్యూ ఎడిషన్ ఎలా చేయవచ్చునో చూడాలని సీఎం అన్నారు. మన వద్ద లభించే మినరల్స్ ను మెరుగు పరిచే పరిశ్రమలపై దృష్టి పెట్టాలని సూచించారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో జరిగిన సిలికా, క్వార్ట్జ్ అక్రమ తవ్వకాలపై ఇప్పటి వరకు జరిపిన విచారణ వివరాలను సీఎంకు అధికారులు తెలియజేశారు. ఈ ప్రాంతంలో పెద్ద ఎత్తున అక్రమ తవ్వకాలు జరిగాయని.... అనుమతి లేని చోట్ల, నిబంధనలకు విరుద్ధంగా ఇష్టారాజ్యంగా తవ్వకాలు జరిపినట్లు గుర్తించామని చెప్పారు. వీటిపై మరింత లోతుగా దర్యాప్తు చేసి... సాక్ష్యాధారాలు సేకరించాలని సీఎం సూచించారు.

# వంద రోజుల్లో స్నేహపూర్వక పారిశ్రామిక విధానం

## రాష్ట్ర పారిశ్రామిక మంత్రి టీజీ భరత్ వెల్లడి

- రూ.75 వేల కోట్ల పెట్టుబడితో రాష్ట్రానికి బీపీసీఎల్ రిఫైనరీ
- కృష్ణపట్నంలో విన్‌ఫాస్ట్ సంస్థ బ్యాటరీల పరిశ్రమ
- కొత్తగా నాలుగు పారిశ్రామిక క్లస్టర్లు
- ఎంఎస్ఎంఈల ప్రోత్సాహకాలు చెల్లిస్తాం



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు అవసరమైన పెట్టుబడులను పెద్ద ఎత్తున ఆకర్షించి తద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో రానున్న వంద రోజుల్లో స్నేహపూర్వక పారిశ్రామిక విధానాన్ని రూపొందించనున్నట్లు రాష్ట్ర పారిశ్రామిక, వాణిజ్య, ఆహారశుద్ధి శాఖ మంత్రి టి.జి. భరత్ తెలిపారు. బుధవారం రాష్ట్ర సచివాలయం నాల్గో బ్లాక్ పబ్లిసిటీ సెల్‌లో పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిశ్రమల శాఖ అధికారులతో సుదీర్ఘంగా చర్చించి రాష్ట్రంలో నూతన పరిశ్రమల ఏర్పాటుకు తీసుకురావాల్సిన పాలసీలపై పలు ఆదేశాలు జారీచేసినట్లు తెలిపారు. గత పదేళ్ల కాలంలో పెట్టుబడుల కోసం వివిధ సందర్భాల్లో చేసుకున్న ఒప్పందాలు, వాటి ప్రస్తుత పరిస్థితిపై అధికారులతో ముఖ్యమంత్రి చర్చించారన్నారు. వచ్చే 100 రోజుల్లో దేశంలోనే ఉత్తమమైన నూతన ఇండస్ట్రియల్ పాలసీ, ఎంఎస్ఎంఇ పాలసీ, ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ, ఇండస్ట్రియల్ క్లస్టర్ పాలసీలను తీసుకురావాలని అధికారులను రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. వీటికి సంబంధించి డ్రాఫ్ట్ పాలసీలను రానున్న 15 రోజుల్లో రూపొందించి, వాటిపై స్టేక్ హెూల్డర్లు అందరితో పూర్తి స్థాయిలో చర్చించి దేశంలోనే ఉత్తమమైన పాలసీలను రూపొందిస్తామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో అపారమైన వనరులు ఉన్నాయని, వాటికి తోడు రాష్ట్రానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడే పెద్ద బ్రాండ్ అని, ఆయన మీద ఉన్న విశ్వాసంతో రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు తరలి వస్తాయనే ఆశాభావాన్ని మంత్రి వ్యక్తం చేశారు. రాష్ట్రానికి వచ్చే పెట్టుబడిదారులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా సింగిల్ విండోలో అన్ని అనుమతులు మంజూరు చేసే విధానాన్ని కూడా అమల్లోకి తెస్తామన్నారు. రాష్ట్ర రాజధాని అమరావతికి దగ్గర్లో ఉన్న కృష్ణాజిల్లా మల్లవల్లి పారిశ్రామిక వాడలో తమ ప్రభుత్వ హయాంలో ఎకరం రూ.8 నుండి 16 లక్షల వరకూ ఉంటే, గత ప్రభుత్వం ఆ ధరను రూ.85 నుండి 90 లక్షల వరకూ పెంచిందన్నారు. ఈ పారిశ్రామిక వాడలో భూముల రేట్లు తగ్గించి, పెట్టుబడులకు ఊతం ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారని, అందుకు తగ్గట్టుగా కూడా తగు చర్యలు తీసుకుంటామన్నారు.

మరో నాలుగు పారిశ్రామిక క్లస్టర్లు అదే విధంగా ఇప్పటికే రాష్ట్రంలో ఓర్వకల్లు, కృష్ణపట్నం, ఏపీ బల్క్‌డ్రగ్ పార్క్, కొప్పర్తి క్లస్టర్లు ఉన్నాయని, వాటికి అదనంగా నూతనంగా మరో నాలుగు పారిశ్రామిక క్లస్టర్లను కుప్పం, సత్యసాయి జిల్లా లేపాక్షి , శ్రీకాకుళం జిల్లా మూలపేట, ప్రకాశం జిల్లాలోని దొనకొండలలో అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారని, రానున్న రోజుల్లో వాటిని కూడా అభివృద్ధి పర్చనున్నట్లు తెలిపారు. రానున్న ఏడాదిలో రూ.1350 కోట్లతో చిత్తూరు నోడ్‌ను అభివృద్ధి పర్చనున్నట్లు తెలిపారు. ప్రస్తుత రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో పీపీపీ విధానాన్ని కూడా అమల్లోకి తేనున్నట్లు తెలిపారు. రూ.75 వేల కోట్లు పెట్టుబడులతో బీపీసీఎల్ రిఫైనరీ రాష్ట్రానికి రాబోతున్నదని, అయితే దాన్ని ఎక్కడ పెట్టాలనే విషయాన్ని ముఖ్యమంత్రి 90 రోజుల్లో నిర్ణయించనున్నట్లు తెలిపారు. విన్‌ఫాస్ట్ సంస్థ రాష్ట్రంలో ఎలక్ట్రికల్ కార్ల పరిశ్రమ పెట్టాలని ముందుకు వచ్చినా గత ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో తమిళనాడు వెళ్లిపోయిందన్నారు. అయితే మా విజ్ఞప్తి మేరకు కృష్ణపట్నంలో బ్యాటరీ పరిశ్రమ ఏర్పాటుకు విన్‌ఫాస్ట్ ముందుకు వచ్చిందన్నారు.

### గత ప్రభుత్వ నిర్లక్ష్యం

రాష్ట్రంలో పరిశ్రమల స్థాపన విషయంలో గత ప్రభుత్వం పూర్తి స్థాయిలో నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించిన ఫలితంగా పలు పరిశ్రమలు రాష్ట్రం నుండి తరలిపోయాయన్నారు. రాష్ట్రంలో గత పదేళ్ల కాలంలో దాదాపు రూ.11 లక్షల కోట్ల మేర పెట్టుబడులు పెడితే 2014-19 మధ్య కాలంలోనే రూ.7 లక్షల కోట్ల పెట్టుబడులు గ్రౌండ్ అయ్యాయన్నారు. ఏపిఐఐసి భూముల కేటాయింపు విషయంలో 2014-19 మధ్య కాలంలో 14 వేల ఎకరాలు పరిశ్రమలకు కేటాయించగా, ఆ భూముల్లో పరిశ్రమలను కూడా స్థాపించారన్నారు. అయితే 2019-24 మధ్య కాలంలో 6,700 ఎకరాల భూములను కేటాయిస్తే వాటిలో ఎన్ని పరిశ్రమలు స్థాపించారు అనే విషయంలో ఏ మాత్రం స్పష్టత లేదన్నారు. గత ప్రభుత్వ హయాంలో పరిశ్రమల పాలసీలో స్పష్టత లేదని, సింగిల్ విండో విధానం కూడా సక్రమంగా అమలు కాలేదన్నారు. గత పదేళ్ల కాలంలో ఎం.ఎస్.ఎం.ఇ.లకు ప్రోత్సాహకాలను అందజేసే విషయాన్ని పరిశీలిస్తే 2014-19 మధ్య కాలంలో 66 శాతం మేర ప్రోత్సాహకాలను విడుదల చేస్తే, గత ప్రభుత్వ హయాంలో కేవలం 34 శాతం ప్రోత్సాహకాలనే విడుదల చేశారన్నారు. ఎంఎస్ఎంఇ, టెక్స్‌టైల్ రంగాలకు సంబంధించి దాదాపు రూ.5 వేల కోట్లు మేర ప్రోత్సాహకాలను చెల్లించాల్సి ఉందని, వచ్చే ఐదేళ్లకు మరో రూ.5 వేల కోట్లు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈ ప్రోత్సాహకాలన్నింటినీ తప్పనిసరిగా చెల్లించేందుకు తగు చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎన్ యువరాజ్ కూడా పాల్గొన్నారు.

# కుప్పంలో వైసీపీకి ఎదురుదెబ్బ

### టీడీపీలో చేరిన కౌన్సిలర్లు, ఎంపీటీసీలు

అమరావతి(చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలో వైసీపీకి ఎదురుదెబ్బ తగిలింది. కుప్పం వైసీపీ నేతలు బుధవారం చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరారు. ఐదుగురు వైసీపీ కౌన్సిలర్లు, 15 మంది ఎంపీటీసీ సభ్యులు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారందరికీ పార్టీ కండువాలు కప్పిన చంద్రబాబు టీడీపీలోకి సాదర స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీడీపీలో చేరిన కుప్పం నేతలు మాట్లాడుతూ, కుప్పం అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని అన్నారు. వైనాట్ 175 అన్నారు... కుప్పంలో రౌడీయిజాన్ని పెంచి పోషించారు.... కుప్పంను సర్వనాశనం చేశారంటూ వారు ధ్వజమెత్తారు. కుప్పం నియోజకవర్గంలో గతంలో చంద్రబాబు పట్ల వైసీపీ నేతలు వ్యవహరించిన తీరు కారణంగా ప్రజల్లోనే వ్యతిరేకత వచ్చిందని వివరించారు. ఎమ్మెల్సీ శ్రీకాంత్ మాట్లాడుతూ, త్వరలోనే మరికొందరు కుప్పం వైసీపీ నేతలు కూడా టీడీపీలో చేరుతున్నారని వెల్లడించారు. ఐదేళ్లుగా కుప్పంలో ఎలాంటి అరాచకాలు చోటుచేసుకున్నాయో అందరికీ తెలుసన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన 40 రోజుల్లోనే నియోజకవర్గ అభివృద్ధికి చంద్రబాబు నిధులు కేటాయిస్తున్నారని శ్రీకాంత్ తెలిపారు.

# మనసును కలిచివేసింది

- ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్యపై మంత్రి డోలా
- ఘటనపై పూర్తిస్థాయి విచారణకు ఆదేశం



అమరావతి (చైతన్య రథం): శ్రీకాకుళం జిల్లా నందిగాం అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య ఘటనపై రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి విచారం వ్యక్తం చేశారు. ఘటనకు సంబంధించిన వివరాలను శ్రీకాకుళం జిల్లా కలెక్టర్, ఎస్పీలనుఅడిగి తెలుసుకున్నారు. ఘటనపై పూర్తిస్థాయి దర్యాప్తునకు మంత్రి ఆదేశించారు. మంత్రి మాట్లాడుతూ విద్యార్థిని ఆత్మహత్య ఘటన విచారకరమని, మనసును తీవ్రంగా కలిచివేసిందన్నారు. ఏమైనా సమస్యలుంటే టీచర్ల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలి తప్ప విద్యార్థులు మనోధైర్యాన్ని కోల్పోవద్దని సూచించారు. క్షణికావేశంలో ప్రాణాలు తీసుకుని బంగారు భవిష్యత్ పాడుచేసుకోవద్దని హితవు పలికారు. ఈ సందర్భంగా విద్యార్థిని కుటుంబ సభ్యులకు మంత్రి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.

# మళ్లీ తగ్గిన నిత్యావసర ధరలు

అమరావతి (చైతన్య రథం): మండుతున్న నిత్యావసరాల ధరలను సామాన్యులకు అందుబాటులోకి తెచ్చేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. కొన్ని నిత్యావసరాలపై ఇప్పటికే ధరలు తగ్గించిన సర్కారు, గురువారం నుంచీ మళ్లీ తగ్గించిన ధరలతో నిత్యావసరాలను అందుబాటులోకి తెస్తోంది. ఈమేరకు రాష్ట్ర పౌరసరఫరాల శాఖామంత్రి నాదెండ్ల మనోహర్ బుధవారం ప్రకటన చేశారు. నిత్యావసరాలైన బియ్యం, కందిపప్పు, స్టీమ్డ్ బియ్యం ధరలను మరో దఫా తగ్గిస్తూ, సవరించిన ధరలను ప్రకటించారు. రైతు బజార్లలో ఏర్పాటు చేసిన కౌంటర్లలో కందిపప్పు కిలో రూ.160 నుంచి రూ.150కీ, బియ్యం రూ.48 నుంచి రూ.46కీ, స్టీమ్డ్ బియ్యం రూ.49 నుంచి రూ.47కి తగ్గించారు. ప్రత్యేక కౌంటర్లలో గురువారం నుంచి తగ్గింపు ధరలకే నిత్యావసరాలను విక్రయిస్తారు. ఇందుకు తగు ఏర్పాట్లు చేయాలని జాయింట్ కలెక్టర్లను మంత్రి మనోహర్ ఆదేశించారు. రాష్ట్రంలోని ఎన్డీయే ప్రభుత్వం నెలరోజుల వ్యవధిలో బియ్యం, కందిపప్పు ధరలను రెండు సార్లు తగ్గించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చింది.

ప్రజలు, కార్యకర్తల నుండి

# నిత్యం వినతుల స్వీకరణ

- టీడీపీ కేంద్ర కార్యాలయంలోనే మంత్రులు, నేతలు
- నేటి నుంచి 14 వరకు అందుబాటులో ఉండేవారి జాబితా విడుదల

అమరావతి (చైతన్యరథం): తెలుగుదేశంపార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి ఆదేశాల మేరకు మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాయలంలో ప్రతిరోజూ రాష్ట్ర మంత్రులు, టీడీపీ నాయకులు ప్రజలు, పార్టీ శ్రేణుల కోసం అందుబాటులో ఉంటున్నారు.

కార్యకర్తలు, నాయకులు, ప్రజల నుంచి వివిధ సమస్యలపై వినతిపత్రాలు స్వీకరిస్తున్నారు. ఈ క్రమంలో ఆగస్ట్ 1వ తేదీ నుంచి 14వ తేదీ వరకు కేంద్ర కార్యాలయంలో అందుబాటులో ఉండే మంత్రులు, నాయకుల వివరాలను టీడీపీ బుధవారం విడుదల చేసింది.

**ఆగస్ట్ 1వ తేదీ**
పర్చూరి అశోక్‌బాబు (ఎమ్మెల్సీ), దేవినేని ఉమామహేశ్వరరావు (మాజీ మంత్రి)

**2వ తేదీ:**
గొట్టిపాటి రవికుమార్(మంత్రి) పల్లా శ్రీనివాస్ యాదవ్ (పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు)

**3వ తేదీ:**
నారా చంద్రబాబు నాయుడు గారు (ముఖ్యమంత్రి,టీడీపీ జాతీయ అధ్యక్షుడు), పల్లా శ్రీనివాస్ యాదవ్ (పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు)

**5వ తేదీ:**
కింజరాపు అచ్చెన్నాయుడు (మంత్రి), బొల్లినేని రామారావు(పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు)

**6వ తేదీ :**
వంగలపూడి అనిత (మంత్రి), బీదా రవిచంద్ర (పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి)

**7వ తేదీ:**
పొంగూరు నారాయణ(మంత్రి), కెఎస్ జవహర్ (పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి)

**8వ తేదీ:**
బీసీ జనార్ధన్‌రెడ్డి(మంత్రి), కోట్ల సూర్య ప్రకాష్‌రెడ్డి(పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు)

**9వ తేదీ:**
నిమ్మల రామానాయుడు (మంత్రి), పల్లా శ్రీనివాస్‌యాదవ్ (పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు)

**10వ తేదీ:**
నారా చంద్రబాబునాయుడు (ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు), పల్లా శ్రీనివాస్‌యాదవ్ (రాష్ట్ర అధ్యక్షుడు)

**12వ తేదీ:**
ఆనం రామనారాయణరెడ్డి (మంత్రి), వర్ల రామయ్య (పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి)

**13వ తేదీ:**
టీ.జీ.భరత్(మంత్రి), వైకుంఠం ప్రభాకర్ చౌదరి (పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి)

**14వ తేదీ:**
డోలా బాలవీరాంజనేయస్వామి(మంత్రి), కిషోర్‌కుమార్‌రెడ్డి (పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి)

# మెక్కినదంతా కక్కిస్తాం!

- సహకార సంఘాల్లో అవినీతిపై మంత్రి అచ్చెన్న
- అవినీతి సొమ్ము రికవరీకి ఆదేశాలు..
- ఒక్క రోజులో రైతు రుణాల మంజూరుకు చర్యలు
- రూ.38.7 వేల కోట్ల సహకార రుణాలు
- ఆప్కాబ్ -డీసీసీబీల రుణ అంచనా ప్రణాళిక
- ఆప్కాబ్, డీసీసీబీ బ్రాంచ్‌ల విస్తృతిపై దృష్టి



అమరావతి (చైతన్య రథం): రాష్ట్రవ్యాప్త సహకార సంఘాల పరిధిలో అవినీతి నిగ్గు తేల్చడమే కాదు, అక్రమంగా మెక్కినదంతా కక్కిస్తామని రాష్ట్ర సహకార మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వెల్లడించారు. బుధవారం శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గం నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో ఆప్కాబ్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో మంత్రి పలు కీలక అంశాలపై చర్చించారు. రాష్ట్రంలో అనేకచోట్ల నకిలీ ధృవపత్రాలతో రుణాలు, రైతుల పేరుతో అదనపు రుణాలు, అధికారులే బినామీ పేర్లతో రుణాలు పొందిన విషయాలు తన దృష్టికి వచ్చాయని, సహకార వ్యవస్థను ప్రక్షాళన చేయడమే లక్ష్యంగా పనిచేయాలని అధికారులను ఆదేశించారు. రుణం కోసం రైతులు కాళ్లరిగేలా తిరిగే రోజులు పోవాలని, ఒక్క రోజులో రైతుకు రుణం అందించేలా చర్యలు తీసుకునేందుకు కసరత్తు చేసి త్వరలో ఆదిశగా చర్యలు ప్రారంభించాలని సూచించారు. రైతు అధార్ కార్డుతో మీ భూమి, ఈసీ, ఈ క్రాప్ అనుసంధానించి.. రైతులకు అత్యంత వేగంగా రుణాలు మంజూరు చేయాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో త్వరితగతిన సహకార సంఘాలను ఆన్‌లైన్ చేయాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులకు ఆప్కాబ్ -డీసీసీబీల నుంచి సహకార సంఘాల ద్వారా ఈ ఏడాది రూ.38.7వేల కోట్లు అందించేందుకు అంచనా ప్రణాళిక సిద్ధం చేసినట్లు మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు. రుణాలు మంజూరు చేసే క్రమంలో జాప్యంలేకుండా చూడాలని,రైతులు ఇబ్బందులు పడకుండా తగుచర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ పంట రుణాలతోపాటు రైతులకు దీర్ఘకాలిక రుణాలు,రైతుల పిల్లల చదువు నిమిత్తం విద్యా రుణాలు, విదేశీ విద్యా రుణాలు మంజూరు చేసేందుకు ఆప్కాబ్ మరింత వేగం పెంచాలని మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లాలో డీసీసీబీ, ఆప్కాబ్ బ్రాంచ్‌ల ఏర్పాటుకు కసరత్తు వేగవంతం చేయాలని,అనుమతులకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు తక్షణమే దరఖాస్తు చేయాలని ఆదేశించారు. గ్రామ స్థాయిలో మహిళా మండలి(ఎస్‌హెచ్‌జీ) రుణాలు, ప్రధాన మంత్రి సూర్యఘర్‌యోజన రుణాలు, ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన రుణాలుమంజూరులో ఆప్కాబ్ బ్రాంచ్‌లు, డీసీసీబీలు తమ సేవలు మరింత విస్తృతం చేయాలని సూచనలు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించిన రాయితీ రుణాలతోపాటు హామీలేని రుణాలు (సీజీటీఎమ్ఎస్) రుణాలు మంజూరు గురించి ప్రజలకు అవగాహనపెంచి సాధ్యమైనంత ఎక్కువ మంది సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని మంత్రి అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఆప్కాబ్ ఎండీ శ్రీనాథ్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# బందరు బీచ్‌కి మహర్దశ

- ఐదేళ్ల జగన్ పాలనలో పర్యాటకాన్ని పడకేయించారు
- అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ అథారిటీతో కలిసి వసతులు కల్పిస్తాం
- మంగినపూడి బీచ్‌ను నెంబర్ వన్‌గా అభివృద్ధి చేస్తాం
- గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర



అమరావతి (చైతన్య రథం): బందరుకు మణిహారంలా నిలిచే మంగినపూడి తీరాన్ని దేశంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాలకు పోటీగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర ప్రకటించారు.అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ అథారిటీ ప్రతినిధి కిరణ్‌తో కలిసి బీచ్‌ను సందర్శించారు. వసతులు, రక్షణ చర్యలు గురించి పర్యాటకులను అడిగి తెలుసుకున్నారు. గతంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో బీచ్‌లో అనేక అభివృద్ధి పనులు చేపట్టామని, తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి అభివృద్ధిని పడకేయించారని మండిపడ్డారు. అభివృద్ధి పనులు చేయకపోగా.. ఉన్న వాటినీ నాశనం చేశారన్నారు. మట్టి అమ్ముకుని బీచ్ పరిసరాలు నాశనం చేశారని, తీరంలో విధ్వంసం సృష్టించారని మండిపడ్డారు. కూటమి అధికారంలోకి వచ్చాక మంగినపూడి బీచ్ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. త్వరలోనే ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో బీచ్ పరిసరాల్లో సదుపాయాలు కల్పిస్తామని ప్రకటించారు.అవసమైన మేరకు హెూటళ్లు, రిసార్టులు, బీచ్ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడతామన్నారు. భద్రతతో కూడిన ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పాటు చేస్తామని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు.



# అబద్ధాల పత్రిక, టీవీపై చట్టపరంగా చర్యలు

## స్పష్టం చేసిన మంత్రి పార్థసారథి

- ఆరోగ్యశ్రీ పై తప్పుడు రాతలు మానుకోవాలి
- జగన్‌కు దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలి
- బిల్లులు కట్టకపోవడంతో నాడు ఆసుపత్రులు ఆరోగ్యశ్రీని నిలిపేశాయి
- పేదలకు వైద్యం అందకుండా చేసిన చేతగాని పాలన జగన్‌ది
- జగన్ అసమర్థత వల్లే అప్పుల ఊబిలో రాష్ట్రం
- ఆగస్ట్ 1 నే ప్రతి ఇంటికి పింఛన్
- రాష్ట్రాభివృద్ధికి, ప్రజారోగ్యానికి చంద్రబాబు, పవన్, మోదీ కట్టుబడి ఉన్నారు



అమరావతి(చైతన్యరథం): జగన్‌కు దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలని, ఐదేళ్లలో వారు ప్రజలకు చేసిన మేలు ఏంటో చెప్పాలని గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీకి రాకుండా అబద్ధాల పత్రిక, టీవీని పెట్టుకుని గోబెల్స్ ప్రచారం చేయిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్‌తో కలిసి బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి పార్థసారథి మాట్లాడుతూ ఎన్నికల హామీని అమలు చేస్తూ.. ఇచ్చిన మాట ప్రకారం పెంచిన పింఛన్ ఇంటివద్దనే అందించిన ఘనత చంద్రబాబు ప్రభుత్వానిదన్నారు. ఆగస్టే నెలలోనూ 1వ తేదీనే ఇళ్లవద్ద పింఛన్ అందించేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. గత ప్రభుత్వం కుంటి సాకులతో పింఛన్ దారులను ఇబ్బంది పెట్టింది. నేడు సచివాలయ సిబ్బందితోనే ఇంటింటికి పింఛన్ అందిస్తున్నాం. చంద్రబాబు నాయకత్వంతోనే ఏదైనా సాధ్యం అవుతుంది. ఒకే రోజున మొత్తం పింఛన్లు అందించేందుకు కృషి చేస్తున్నాం. గత నెలలో జరిగిన చిన్న, చిన్న తప్పులు కూడా పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని మంత్రి పార్థసారథి చెప్పారు.

### జగన్ పాలనవల్లే..

గత ప్రభుత్వ అసమర్ధ పాలన కారణంగా రాష్ట్రం ఆర్థికంగా చితికిపోయింది. ఇటువంటి పరిస్థితిలో కూడా ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ.. పింఛన్ దారులందరికీ రూ. 2 వేల 737 కోట్లను ఒకే రోజు పంపిణీ చేయబోతున్నాం. పోయిన సారి సర్వర్ సమస్యలు వచ్చినా అధికారులు, సచివాలయ సిబ్బంది నిబద్ధతతో పింఛన్లను పంపిణీ చేశారు. ప్రజల ఉపాధిపట్ల విజన్ లేని జగన్ పాలన కారణంగా రాష్ట్రం అధోగతి పాలైంది. నేడు అటువంటి రాష్ట్రాన్ని గాడిలో పెట్టడానికి చంద్రబాబు ప్రయత్నిస్తున్నారు. చంద్రబాబు మీద నమ్మకంతో ఇతర రాష్ట్రాల వారు పెట్టుబడులు పెట్టడానికి వస్తున్నారు. అసెంబ్లీకి రాకుండా తప్పించుకుంటున్న జగన్..ప్రజల కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్న ప్రభుత్వంపై అబద్ధాలతో బురదజల్లుతున్నారు. జగన్‌కు దమ్ముంటే రాష్ట్రానికి చేసిన మేలేమిటో చెప్పాలి. మేము విడుదల చేస్తున్న శ్వేతపత్రాలు తప్పు అని అసెంబ్లీకి వచ్చి నిరూపించాలని మంత్రి పార్థసారథి సవాల్ విసిరారు.

### వాస్తవాలయితే అసెంబ్లీలో చర్చించాలి

వ్యక్తిగత గొడవలు, గంజాయికి మత్తులో జరిగిన హత్యపై ఢిల్లీకి వెళ్లి మరీ వైసీపీ నేతలు ధర్నాచేయడం సిగ్గుచేటు. వైసీపీ నేతలు చేప్పేవి వాస్తవాలయితే అసెంబ్లీలో చర్చించాలి. దాన్ని వైసీపీ కరపత్రికలా మారిక పత్రికలో ప్రచురించుకోవాలి. అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సవాల్ విసిరితే దానిని స్వీకరించలేని దౌర్భాగ్యస్థితిలో వైసీపీ నేతలు ఉన్నారు. పత్రిక, టీవీ ఉందని అబద్ధాలు ప్రచారం చేయడం సబబు కాదు. ఆరోగ్యశ్రీలో కూడా రూ. 1500 కోట్లు మా ప్రభుత్వం ఎగ్గొట్టిందని మాట్లాడుతున్నారు. వైసీపీ దుర్మార్గాలు, దుష్ఫలితాల ప్రభావమే ఈ పరిస్థితికి కారణం. వైసీపీ పాలనలో ఆసుపత్రులకు చెల్లించాల్సిన బిల్లులు చెల్లించకపోవడంతో ఆరోగ్య శ్రీ సేవలు నిలిపేస్తూ ఎన్నో సార్లు ఆయా ఆసుపత్రులు ధర్నాకు దిగాయి. వైసీపీ నేతలు చేసిన ఆర్థిక అవకతవకలు, రాష్ట్రాన్ని ఆర్థికంగా కుదేలు చేయడం వల్ల చివరికి ప్రభుత్వ ఆసుపత్రుల్లో భోజనాలు సరఫరా చేసిన వారికి కూడా బిల్లులు ఇవ్వలేకపోయారని మంత్రి పార్థసారథి ధ్వజమెత్తారు.

### మూల్యం చెల్లించుకుంటారు

రాష్ట్రాన్ని రూ. 11 లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టి ఆరోగ్య శ్రీకి డబ్బులు చెల్లించలేదని మా ప్రభుత్వంపై ఆరోపణలు చేయటం ఎంతవరకు సమంజసం. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధాని మోదీ ఈ రాష్ట్రంలో ఆరోగ్య పరిస్థితులను మెరుగు పరిచేందుకు కట్టుబడి ఉన్నారు. టీడీపీ ప్రభుత్వం గతంలో బీపీఎల్ దిగువన ఉన్న కోటి 20 లక్షమందికి ఈ పథకాన్ని వర్తింప చేసింది. 12 లక్షల మందికి రూ.50,330 కోట్లు చెల్లించింది. 6 లక్షల మందికి మూత్రపిండాల మార్పిడి... 3 లక్షల మందికి ఉచిత వైద్యసేవలు అందిచాం. 70 శాతం క్లైయిమ్స్‌ను వెంటనే చెల్లించిన ఘనత టీడీపీ ప్రభుత్వానిది. జగన్ పాలనలో ఎన్నోసార్లు ఆరోగ్య శ్రీ సేవలను కొనసాగించలేమని ఆసుపత్రులు చెప్పాయి. దీంతో లక్షలాది మంది పేదలకు ఆరోగ్యం అందలేదు. అబద్ధాల పత్రిక ఉందని గోబెల్స్ ప్రచారం చేస్తే చూస్తూ ఊరుకునేది లేదు. అబద్ధాలు ప్రచారం చేయడం మాని అసెంబ్లీకి వచ్చి వైసీపీ నేతలు చేసిన మేలు ఏదైనా ఉంటే చెప్పుకోవాలి. ప్రజలు ఎంతో నమ్మకంతో ఇచ్చిన అవకాశాన్ని, ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునేలా మా ప్రభుత్వం ముందుకు వెళ్తుంది. వైసీపీ నేతలు చేసిన కబ్జాలు, విధ్వంసం, అభివృద్ధి లేమి నుంచి ప్రజల దృష్టి మళ్లించటానికి తప్పుడు ప్రచారం చేస్తున్నారు. రాష్ట్ర ఇమేజ్‌ను డ్యామేజ్ చేసేందుకు అబద్ధాలు ప్రచారం చేస్తే మూల్యం చెల్లించుకుంటారని మంత్రి పార్థసారథి హెచ్చరించారు.

# భూమి లాగేసుకుని, చంపి కాలువలో పడేస్తామని బెదిరింపులు

- టీడీపీ జాతీయ కార్యాలయంలో బాధితుడి ఫిర్యాదు
- వినతులతో తరలివచ్చిన అర్జీదారులు
- స్వీకరించిన మంత్రి పార్థసారథి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యురాలు సీతారామలక్ష్మి
- సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు



అమరావతి (చైతన్యరథం): టీడీపీ జాతీయ కార్యాలయానికి పోటెత్తుతున్న అర్జీలను చూస్తుంటే గత ప్రభుత్వం ప్రజా సమస్యలను పూర్తిగా విస్మరించిందనే విష యం స్పష్టమవుతోంది.భూ సమస్యలు, పిం ఛన్లు, గుంతల రోడ్లు, నిరుద్యోగం, అక్రమ కేసులు, బిల్లులు రాని వారు, ఆర్థిక ఇబ్బం దులు, ఆరోగ్య సమస్యలు, ఆడబిడ్డలపై హత్యాచారాలు, హత్యలు.. ఇలా నిత్యం వందల సంఖ్యలో వినతులు వస్తున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు నిత్యం టీడీపీ జాతీయ కార్యాలయంలో అందుబాటులో ఉంటున్న మంత్రులు, నేత లు.. ప్రజల వినతులను ఓపిగ్గా వింటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. ఈ క్రమంలో బుధవారం మంత్రి కొలుసు పార్థసారథి, పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యురా లు తోట సీతారామలక్ష్మి అర్జీలు స్వీకరించారు.

మళ్లీ వైసీపీ అధికారంలోకి వస్తే నడి రోడ్డుపై చంపి కాలువలో పడేస్తామని తన ను బెదిరించారని, తమ భూమి లాక్కుని ఇబ్బంది పెడుతున్నారని, నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో భయం వీడి బయటకు వచ్చి ఫిర్యాదు చేస్తున్నానని పశ్చిమ గోదావరి జిల్లా ఆచంట నియోజకవర్గం పెనుమంట్ర మండలం వేలగలేరు గ్రామానికి చెందిన కొవ్వూరి భాస్కరరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమం లో అర్జీని అందించి తన గోడు వెళ్లబోసుకు న్నాడు. తనకు న్యాయం చేయాలని కన్నీళ్ల పర్యంతమయ్యాడు.

చిత్తూరు జిల్లా వేనుగోపాలపురం మండలం పెనమలూరు గ్రామం వడ్డెర కమ్యూ నిటీకి చెందిన ఇంటర్ చదివే అమ్మాయి భవ్యశ్రీని మాజీ ఉపముఖ్యమంత్రి నారా యణస్వామి బంధువులు బంధించి అత్యా చారం చేసి గత ఏడాది సెప్టెంబర్ 29న అతిదారుణంగా చంపేసి, దాన్ని ఆత్మహత్య గా చిత్రీకరించి కేసును తప్పు దారి పట్టించారని, నేరస్థుల ను శిక్షించాలని టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పల్లెపు మునుస్వామి వినతి పత్రం అందించారు.

విజయనగరం జిల్లా నెల్లిమర్ల మండ లం తంగుడుబిల్లి గ్రామానికి చెందిన పోతల రాజప్పన్న విజ్ఞప్తి చేస్తూ.. రణస్థలం నుండి రామతీర్థం వరకు ఉన్న కేఆర్ రోడ్డు ఎప్పుడో 14 సంవత్సరాల క్రితం నిర్మించా రని, నేడు ఆరోడ్డు గుంతలతో అధ్వాసంగా ఉందని, ఆ రోడ్డులో వెళ్లాలంటే ఎప్పుడు ఏం జరుగుతుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారన్నారు. వెంటనే రోడ్డు నిర్మా ణం చేపట్టాలని వినతిపత్రం అందించారు.

పశ్చిమగోదావరి జిల్లా పాలకోడేరు మండలానికి చెందిన పార్వతి అనే మహిళ పొట్టకూటికోసం 2013లో దుబాయి వెళ్లిం దని, ఆమె ఏమైందో జాడ తెలియలేదని, ఆమెను తిరిగి స్వదేశానికి రప్పించాలని ఆమె బంధువు కోటేసు విజ్ఞప్తి చేశాడు.

తన భర్త జీవనోపాధికి ఇతర దేశాలకు వెళ్లి అక్కడ ప్రమాదవశాస్తు మరణించా డని, తనకు ఇద్దరు కుమారులు ఉన్నారని, తనకు జీవనోపాధి లేదని,కుమారుల విద్యా భివృద్ధికి సాయం చేయాలని పశ్చిమ గోదా వరి జిల్లా భీమవరం మండలం గూట్లపాదు గ్రామానికి చెందిన తిరుమాని అనంత లక్ష్మి విన్నవించారు.

మాచర్ల నియోజకవర్గం కంభంపాడు గ్రామానికి చెందిన ఓ మహిళ తన సమస్య విన్నవిస్తూ.. తన భర్త మరో పెళ్లి చేసుకు నేందుకు తనను విడాకులు ఇవ్వాలని ఇబ్బంది పెడుతున్నాడని తెలిపింది. దానిపై కేసు కోర్టులో ఉందని, అయినప్పటికీ అధికారులకు, నాయకులకు డబ్బులు ఇచ్చి మేనేజ్ చేస్తున్నాడని తనకు న్యాయం చేయాలని ఆవేదన వ్యక్తం చేసింది.



చైతన్యరథం

## నేడు సీఎం చంద్రబాబు శ్రీశైలం పర్యటన

### అధికారుల పకడ్బందీ ఏర్పాట్లు - పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

శ్రీశైలం: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం శ్రీశైలంలో పర్యటించనున్న నేపథ్యంలో అధికారులు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. శ్రీశైలంలోని నల్లమల అడవులను గ్రేహౌండ్స్, బాంబుస్క్వాడ్, స్పెషల్ పార్టీ పోలీసులు జల్లెడ పడుతున్నారు. శ్రీశైలం ఆలయం, జలాశయం వద్ద ఏర్పాట్లను నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి, ఎస్పీ అధిరాజ్ సింగ్ రానా పరిశీలించారు. అనంతరం సున్నిపెంట ప్రజావేదిక, హెలిప్యాడ్ ప్రాంతాలను వారు పరిశీలించారు. హెలిప్యాడ్ వద్ద బాంబు, డాగ్ స్క్వాడ్లతో ముమ్మర తనిఖీలు చేస్తున్నారు. సీఎం పర్యటన విజయవంతం అయ్యేలా పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అన్ని శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

**ముఖ్యమంత్రి పర్యటన వివరాలు..**

గురువారం ఉదయం 9:50గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు సున్నిపెంట హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. అనంతరం శ్రీశైలంలో స్వామి,అమ్మవార్లను దర్శించుకుంటారు. శ్రీశైలం ప్రాజెక్టు వద్ద జలహారతి కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. తర్వాత కుడిగట్టు జలవిద్యుత్ కేంద్రాన్ని సందర్శిస్తారు. అనంతరం సున్నిపెంట వాటర్ యూజర్స్ అసోసియేషన్ సభ్యులతో సీఎం ముఖాముఖి చర్చాగోష్టి నిర్వహిస్తారు. అనంతరం సత్యసాయి జిల్లా పర్యటనకు సీఎం వెళ్లనున్నారు.

## పిన్నెల్లికి మరోసారి చుక్కెదురు

### బెయిల్ నిరాకరించిన జిల్లా కోర్టు

గుంటూరు: వైసీపీ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి న్యాయస్థానంలో మరోసారి చుక్కెదురైంది. గుంటూరు జిల్లా కోర్టు పిన్నెల్లికి బెయిల్ నిరాకరించింది. గతంలో సెషన్స్ కోర్టు పిన్నెల్లి బెయిల్ పిటిషన్‌ను తోసిపుచ్చడం తెలిసిందే. ఇప్పుడు గుంటూరు డిస్ట్రిక్ట్ కోర్టులోనూ బుధవారం ఆయనకు నిరాశ తప్పలేదు. ఎన్నికల సమయంలో కారంపూడి సీఐ నారాయణస్వామిపై దాడి, టీడీపీ ఏజెంట్ నంబూరి శేషగిరిరావుపై దాడి, హత్యాయత్నం చేశారన్న అభియోగాలతో పిన్నెల్లిపై కేసులు నమోదయ్యాయి. ఈ రెండు కేసుల్లో ఆయన రిమాండ్ ఖైదీగా నెల్లూరు జైలులో ఉన్నారు. ఈరెండు కేసుల్లోనూ బెయిల్ కోరుతూ, పిన్నెల్లి దాఖలు చేసిన పిటిషన్లపై బుధవారం గుంటూరు జిల్లా కోర్టు విచారణ చేపట్టింది. ఆ రెండు బెయిల్ పిటిషన్లను న్యాయమూర్తి కొట్టివేశారు.

## గిరిజనుల సమస్యలపై సీఎం చంద్రబాబు సానుకూల నిర్ణయాలు

### - రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు కొండారెడ్డి కృతజ్ఞతలు

అమరావతి (చైతన్యరథం): గత వైకాపా ప్రభుత్వంలో గిరిజనులపై విచ్చలవిడిగా దాడులు జరిగాయని, వాటిపై సమగ్ర విచారణ చేసి నిందితులకు శిక్షలు పడేలా.. గిరిజన బాధితులకు న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు డా.కొండారెడ్డి నరహరి వరప్రసాద్ కోరారు. రాష్ట్రంలోని గిరిజనుల సమస్యలపై వెలగపూడిలోని సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని కలిసి వినతిపత్రం సమర్పించామన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గిరిజన జనాభా ఎక్కువగా ఉన్న 102 నియోజకవర్గాలలో పర్యటించి గిరిజనుల సమస్యలను తెలుసుకున్నామని, ఆ సమస్యలనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. గిరిజనుల స్థితిగతులపై వినతిపత్రంలో పేర్కొన్న అనేక సమస్యలపై చంద్రబాబు సహృదయంతో స్పందించి గిరిజనులకు మేలు చేసేలా నిర్ణయాలు తీసుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. గత పాలనలో గిరిజనులు అనారోగ్యం పాలైతే వారికి డోలీలు తప్ప మరో గతిలేదన్న పరిస్థితులు ఉండేవి. ఫీడర్ అంబులెన్సులు లేక, హెల్త్ అసిస్టెంట్లు లేక వందలాది మంది గిరిజనులు మృత్యువాత పడ్డారని ఆవేదనవ్యక్తం చేశారు.

గిరిజన మహిళలు డోలీలోనే ప్రసవించడం, ప్రసవ వేదనలు పడి చనిపోయిన సంఘటనలు ఉన్నాయన్నారు. ఇలాంటి సమస్యలన్నింటిపై చంద్రబాబు నాయుడు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించడం ఎంతో సంతోషం అన్నారు. జగన్ రెడ్డి సైకో పాలనలో గిరిజనుల అభివృద్ధికి కీలకంగా వ్యవహరించే ట్రైకార్, జీసీసీ, ఐటీడీఏలను నిర్వీర్యం చేసి గిరిజనుల జీవన ప్రమాణాలను దిగజార్చారన్నారు. కానీ, నేడు కూటమి ప్రభుత్వం వచ్చిన రెండు నెలల్లోపే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తీసుకున్న నిర్ణయాలతో తిరిగి గిరిజనుల జీవన ప్రమాణాలు మెరుగుపడనున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. గత వైకాపా ప్రభుత్వంలో రద్దు చేసిన 16 గిరిజన సంక్షేమ పథకాలను పునరుద్ధరించడం గిరిజనులకు ఎంతో మేలు చేస్తుందన్నారు.

**కూటమి ప్రభుత్వంలో గిరిజనులకు న్యాయం**

కూటమి ప్రభుత్వంలో గిరిజనులకు న్యాయం జరుగుతుందనే నమ్మకం కలిగిందని..ఇటీవల కేంద్ర బడ్జెట్‌లో సైతం గిరిజనుల సామాజిక, ఆర్థికాభ్యున్నతికి.. 'జన్ జాతీయ ఉన్నత్ గ్రామ అభియాన్' పేరుతో ఒక ప్రత్యేక పథకాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. జన్‌జాతీయ ఉన్నత్ గ్రామ అభియాన్ పథకంలో భాగంగా దేశవ్యాప్తంగా 63వేల గిరిజన గ్రామాల్లోని 5కోట్ల మంది గిరిజనులకు లబ్ధి చేకూరనుందని ఆనందం వ్యక్తం చేశారు.

గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడానికి కేంద్ర ప్రభుత్వం మారుమూల ప్రాంతాల్లోని ఏకలవ్య ఆదర్శ గురుకుల విద్యాలయాల ఏర్పాటుకు రూ.6,399 కోట్లు, ఉన్నత విద్య అభ్యసించే ఎస్టీ విద్యార్థుల నేషనల్ ఫెలోషిప్‌కు రూ.6,611 కోట్లు కేటాయించడం సంతోషదాయకం అన్నారు. గిరిజనుల సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక ప్రగతికి మేలు చేస్తున్న కూటమి పార్టీలకు గిరిజనుల మద్దతు ఎప్పుడూ ఉంటుందన్నారు.

## నవీ ముంబైలో మంత్రి నారాయణ బృందం పర్యటన

- సిడ్కో అధికారులతో సమావేశం
- నవీ ముంబై అభివృద్ధి ప్రణాళికలపై సిడ్కో అధికారుల పవర్ పాయింట్ ప్రజెంటేషన్



అమరావతి (చైతన్యరథం): రాజధాని అమరావతి నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించే క్రమంలో భాగంగా నవీ ముంబై నగర నిర్మాణ తీరుతెన్నులను అధ్యయనం చేసేందుకు వెళ్లిన రాష్ట్ర మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖల మంత్రి నారాయణ, అధికారుల బృందం బుధవారం అక్కడి అధికారులతో భేటీ అయింది. నవీ ముంబై నిర్మాణంలో ముఖ్యభూమిక పోషిస్తున్న మహారాష్ట్ర ప్రభుత్వ సంస్థ.. సిటీ అండ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (సిడ్కో) అధికారులతో నారాయణ బృందం సమావేశమై ఆ నగర నిర్మాణ తీరుతెన్నుల గురించి వివరాలు తెలుసుకుంది.

రాజధాని అమరావతిని ప్రపంచంలో నెంబర్‌వన్‌గా నిర్మించాలనే లక్ష్యంతో సీఎం చంద్రబాబు ముందుకెళ్తున్నారు. దీనికి తగ్గట్లుగా గతంలోనే మాస్టర్‌ప్లాన్ రూపొందించారు. 2019లో మరోసారి తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఉంటే అమరావతికి ప్రత్యేక గుర్తింపు వచ్చేది. అయితే ఆ ఎన్నికల్లో టీడీపీ పరాజయం చెందటంతో తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం అమరావతి నిర్మాణాన్ని అటకెక్కించింది. అమరావతి విధ్వంసానికి పూనుకుంది. అయితే ఇటీవలి ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతి నిర్మాణాన్ని వేగవంతం చేయాలని నిర్ణయించింది. రాజధాని నిర్మాణంలో 2019కు ముందు ఉన్న మాస్టర్ ప్లాన్ ప్రకారమే ముందుకెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించింది. అమరావతి నిర్మాణంలో భాగంగా దేశవిదేశాల్లో అభివృద్ధి చెందిన ఆధునిక నగరాల నిర్మాణాల్లో అనుసరించిన విధానాలను గతంలో ఏపీ ప్రభుత్వం అధ్యయనం చేసింది.



తాజాగా పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి పొంగూరు నారాయణ ఆధ్వర్యంలోని బృందం నవీ ముంబైలో పర్యటించింది. మంత్రి నారాయణతో పాటు సీఆర్డీయే కమిషనర్ కాటంనేని భాస్కర్, అదనపు కమిషనర్లు నవీన్, సూర్యసాయి ప్రవీణ్ చంద్‌లు ఈ పర్యటనకు వెళ్లారు. సిడ్కో అధికారులతో మంత్రి బృందం సమావేశమైంది. నవీ ముంబై నగర ప్రణాళికలు, అభివృద్ధిలో సిడ్కో పాత్ర చాలాకీలకమైనది. మంత్రి నారాయణ బృందం నవీ ముంబైలో రోడ్ నెట్‌వర్క్, ఇతర అభివృద్ధి ప్రాజెక్టులపై అధ్యయనం చేసింది. సిడ్కో అధికారులతో కలిసి నవీ ముంబైలో మంత్రి నారాయణ బృందం పర్యటించింది. నవీ ముంబై ఎయిర్ పోర్ట్ ప్రభావిత నోటిఫైడ్ ఏరియాను కూడా పరిశీలించింది. అక్కడి గృహ నిర్మాణ పథకాలు, ఆర్థిక, అభివృద్ధి ప్రణాళికల గురించి నారాయణ బృందానికి సిడ్కో అధికారులు వివరించారు. నవీ ముంబై అభివృద్ధిపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ సైతం ఇచ్చారు.

## విద్యార్థులకు పుస్తకాలు అందచేసిన మంత్రి సవిత

పెనుకొండ (చైతన్యరథం): శ్రీసత్యసాయి జిల్లాలో నియోజకవర్గ కేంద్రం పెనుకొండలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత బుధవారం పుస్తకాలు అందచేశారు. అనంతరం విద్యార్థులనుద్దేశించి మంత్రి సవిత మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా కూటమి ప్రభుత్వం విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని కళాశాలలు ప్రారంభం కాగానే ఉచితంగా పుస్తకాలు, బ్యాగులు అందచేస్తోందన్నారు.

విద్యార్థి దశ నుంచే చదువుపట్ల ఆసక్తితో పాటు లక్ష్యాన్ని ఏర్ప రుచుకొని దానిని సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్. విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో మరిన్ని అభివృద్ధి పథకాలను అమలుచేసి కూటమి ప్రభుత్వంలో విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





చైతన్యరథం

పుణ్యభూమి నా దేశం నమో నమామి

## సంపాదకీయం

### కేస్ స్టడీ!

[illegible]

## మాటకు మాట



ఆరోగ్యశ్రీని చంద్రబాబు చంపారు
[illegible]: మాజీ మంత్రి విడదల రజని



[illegible]

ప్రజాభాగస్వామ్యంతో..

# మత్తుపై ఉక్కుపాదం

రాష్ట్రంలో ఎన్నికల సంవత్సరంగా గంజాయి అంశం ప్రధాన ఎజెండాగా ప్రజల ముందుకొచ్చింది. [illegible]

నీరుకొండ ప్రసాద్

[illegible]



గత ఐదేళ్ల జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలో గంజాయి విరగ పండిందని చెప్పడానికి -బుధవారం లోక్‌సభలో ఎంపీల ప్రశ్నకు కేంద్రం ఇచ్చిన సమాధానమే నిదర్శనం. దేశంలో మాదకద్రవ్యాలు, మత్తుపదార్థాల రవాణాపై సభ్యుల ప్రశ్నకు సమాధానమిస్తూ.. -ఏపీకి మొదటిస్థానమని ర్యాంకు ఇవ్వడం ఇక్కడి పరిస్థితులకు అద్దంపట్టేదే. 2020లో ఏపీనుంచి 1,60,42 కేజీలు, 2021లో 1,91,712 కేజీలు, 2022లో 1,69,201 కేజీల మాదకద్రవ్యాలు, గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నట్టు వెల్లడించింది.

# ఆఫీసుకు రాకుండానే లక్షల్లో జీతాలు

- ఏపీ ఫుడ్ కమిషన్‌ను వర్క్ ఫ్రమ్ హోమ్‌గా మార్చేసిన చైర్మన్, సభ్యులు
- ప్రజాధనంతో జీతం.. వైసీపీకి చైర్మన్ ప్రచారం
- ఉత్తుత్తి తనిఖీలతో చైర్మన్ విజయ్ ప్రతాప్‌రెడ్డి హంగామా
- రెండున్నరేళ్లలో ఒక్క కేసు కూడా నమోదు చేయని వైనం
- కాకినాడ కేంద్రంగా వేలటన్నుల రేషన్ బియ్యం అక్రమరవాణా
- కూటమి ప్రభుత్వం వచ్చాక బయటపెట్టిన మంత్రి నాదెండ్ల
- ఫుడ్ కమిషన్ చైర్మన్, సభ్యులు రెండున్నరేళ్లు నిద్రపోయారా?
- కమిషన్‌ను వెంటనే ప్రక్షాళన చేయాలి
- టీడీపీ నేత విజయ్‌కుమార్ ధ్వజం



అమరావతి(చైతన్యరథం): [illegible]

### పదవిలో ఉంటూ రాజకీయాలా?

[illegible]

### పోలీసు కేసులున్నా ఎలా నియమిస్తారు..

[illegible]

### ప్రక్షాళన చేయాలి

[illegible]

## నేటినుండి తల్లిపాల వారోత్సవాలు

**- పోస్టర్లను విడుదల చేసిన స్పెషల్ చీఫ్ సెక్రటరీ కృష్ణబాబు**



అమరావతి: రాష్ట్రంలో ఆగస్టు 1వ తేదీ నుండి తల్లిపాల వారోత్సవాలు [illegible]

## పోలీస్ వ్యవస్థలో భారీ ప్రక్షాళన

**57 మంది జగన్ భక్త డీఎస్పీలకు నో పోస్టింగ్ - రాష్ట్రవ్యాప్తంగా 96 మంది బదిలీ**

అమరావతి(చైతన్యరథం): [illegible]

## ఓట్ ఆన్ అకౌంట్ ఆర్డినెన్స్ జారీ

**నాలుగు నెలలకు రూ.1.30 లక్షల కోట్ల బడ్జెట్**

అమరావతి: [illegible]

## రామదూత స్వామి ఆశ్రమంలో లాబ్‌ను ప్రారంభించిన ఇంటూరి



**కందుకూరు (చైతన్యరథం):** గుడ్లూరు మండలం చేవూరు వద్ద శ్రీ రామదూత స్వామి అనాథ పిల్లల ఆశ్రమ పాఠశాలలో... కంప్యూటర్ ల్యాబ్ మరియు ఆడియో విజువల్ క్లాసులను కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభించారు. వేదపారాయణం చేస్తూ ఆత్మీయంగా స్వాగతం పలికిన విద్యార్థులు, ఆశ్రమ నిర్వాహకులు.. తర్వాత దత్తాత్రేయ స్వామి ఆలయంలో ఎమ్మెల్యే పూజలు నిర్వహించారు. ప్రారంభోత్సవ కార్యక్రమాల అనంతరం పాఠశాలలోని 154 మంది విద్యార్థులకు ఎమ్మెల్యే నాగేశ్వరరావు దుప్పట్లు పంపిణీ చేశారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ ఇంచార్జ్ హనుమంతరావు చౌదరి, కమిటీ సభ్యులు శ్రీనివాసరావు, కరస్పాండెంట్ డాక్టర్ ఎం.వి చలపతిరావు, ఆశ్రమ కమిటీ సభ్యులు డాక్టర్ చంద్రకుమార్, టిడిపి నాయకులు, మాజీ ఎంపీపీ పొట్టేళ్ల మురళి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో సహపంక్తి భోజనం చేసిన పరిటాల సునీత

- నసనకోట జ్యోతిబాపూలే పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన సునీత
- విద్యార్థులకు అందించే భోజనం నాణ్యతగా ఉండాలని సూచన
- ఎలాంటి సమస్యలు ఉన్నా.. తన దృష్టికి తీసుకొని రావాలని ఆదేశం
- త్వరలోనే ఇంటర్మీడియట్ కు అనుమతి తీసుకొస్తామన్న సునీత



**రాప్తాడు (చైతన్యరథం):** మాజీ మంత్రి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. రామగిరి మండలం నసనకోట సమీపంలోని మహాత్మాజ్యోతిభా పూలే వెనుక బడిన తరగతుల బాలికల పాఠశాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరిటాల సునీత పాఠశాలలోకి రాగానే అక్కడున్న ఉపాధ్యాయులు, సిబ్బంది అప్రమత్తమ య్యారు. నేరుగా పాఠశాలలోని ప్రతి గదికి వెళ్లి ఆమె పరిశీలించారు. పాఠశాలకు పంపిణీ చేసే సరుకులు, పండ్లు, కూరగాయలు, ఆకుకూరల నాణ్యతను సునీత పరిశీలించారు. భోజనశాల, తరగతి గదులలో పారిశుధ్య పరిస్థితులను చూసి అక్కడ సిబ్బందికి కొన్ని సూచనలు చేశారు. విద్యార్థినులకు అందించే భోజనం నాణ్యతను పరిశీలించారు. అనంతరం విద్యార్థినులతో కలసి సహపంక్తి భోజనం చేశారు. పాఠశాలలో భోజనం నాణ్యత పై ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. అయితే ఇంకా కొంత పరిస్థితి మెరుగుపడాలని సూచనలు చేశారు. అలాగే ప్రస్తుతం ఉన్న పరిస్థితుల గురించి ఆరా తీశారు. పాఠశాల అభివృద్ధికి కావాల్సిన అవసరాలను తెలియజేయాలని ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు.

ఎంతోమందికి ఉపయోగపడేలా ఇక్కడ గురుకుల పాఠశాల తీసుకొచ్చామని అన్నారు. ఇప్పుడు విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా జూనియర్ ఇంటర్ కళాశాలకు అనుమతి కోరామని.. త్వరలోనే అది సాధిస్తామని పరిటాల సునీత అన్నారు. ఈ ప్రభుత్వంలో విద్య విషయంలోనూ అలాగే విద్యార్థులకు నాణ్యమైన భోజనం ఇతర సౌకర్యాల విషయంలో ఎలాంటి రాజీలేదని ఆమె స్పష్టం చేశారు.

## ప్రతిపక్షహోదా జనం కోసమా? జగన్ కోసమా?

- కోర్టు వాయిదాలు తప్పించుకోవడాని మరో నాటకం
- టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి మన్నవ మోహనకృష్ణ మండిపాటు



**గుంటూరు (చైతన్యరథం):** కొండనాలుకకు మందేస్తే... ఉన్న నాలుక ఊడిందన్నట్లు వైసీపీ పరిస్థితి తయారైందని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి టీడీపీ నేత మన్నవ మోహనకృష్ణ ఎద్దేవా చేశారు. వైనాట్ 175 అంటూ ఎగిరెగిరిపడ్డ జగన్మోహన్‌రెడ్డి అతని గ్యాంగ్... ఇప్పుడు అసెంబ్లీలో తమకు ప్రతిపక్షహోదా కావాలంటూ న్యాయస్థానాల ముందు దేహి అనే పరిస్థితి ఎందుకొచ్చిందో ఆలోచించుకోవాలని సూచించారు. ఈ మేరకు మన్నవ మోహనకృష్ణ గుంటూరులోని తన కార్యాలయం నుంచి ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. 'చట్ట సభలంటే జగన్మోహన్‌రెడ్డికి ఏనాడూ గౌరవంలేదు, ప్రజాస్వామ్యం, రాజ్యాంగంపై అసలే నమ్మకం లేదు. సంప్రదాయాలకు విరుద్ధంగా జగన్‌కి ప్రతిపక్షనేత హోదా కావాలని కోరడం దారుణం. ప్రతిపక్ష హోదా జగన్‌కు దక్కాలంటే పదిశాతం సీట్లు... అంటే 18 మంది ఎమ్మెల్యే బలం కావాలి. కానీ జగన్‌తో కలిపి మొత్తం 11 మంది మాత్రమే వైసీపీకి ఉన్నారు. ఒకవేళ కనికరించి ప్రతిపక్ష హోదా ఇస్తే... దాన్ని ఉపయోగించి మళ్లీ కోర్టు వాయిదాలకు వెళ్లకుండా జనోద్ధారకుడిగా సాకులు చెప్పి తప్పించుకోవడానికే ఈ పాకులాట. అధికారంలో ఉన్నప్పుడు ఒక ఉన్మాదిగా వ్యవహరించినందుకే జగన్‌రెడ్డి పార్టీకి అసెంబ్లీలో ప్రతిపక్షహోదా కూడా దక్కకుండా కేవలం 11 సీట్లకే పరిమితం చేశారు ప్రజలు. నవ్వి పోదురుగాక నాకేమి సిగ్గు అన్న చందంగా సంప్రదాయానికి భిన్నంగా ప్రతిపక్ష నేత హోదా కోసం పడుతున్న పడరాని పాట్లు జగన్‌రెడ్డి కోసమే తప్ప.. జనం కోసం మాత్రం కాదనేది బహిరంగ సత్యం. విధి ఎంతో బలీయమైనది... దానిముందు ఎవ్వరైనా, ఎంతటివారైనా తలవంచాల్సిందేనన్న విషయం ఇప్పటికైనా వైసీపీ నాయకులు అర్థం చేసుకోవాలి. అధికారమదంతో న్యాయవ్యవస్థను పరోక్షంగా ప్రభావితం చేయడానికి, భయపెట్టడానికి నాడు జగన్‌రెడ్డి ఎన్నో కుట్రలు పన్నారు. సోషల్ మీడియాలో న్యాయమూర్తులపై ఇష్టానుసారంగా పోస్టులు పెట్టించడంతో పాటు... ఆనాటి మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులను హైకోర్టు న్యాయమూర్తులపై ఉసిగొల్పి... న్యాయమూర్తుల వ్యక్తిగత ప్రతిష్టలను హననం చేశారు.

ఐదేళ్ల వైసీపీ పాలనలో శాంతి భద్రతలు పూర్తిగా అదుపుతప్పాయి. హత్యలు, అత్యాచారాలు, బెదిరింపులు, గంజాయి, డ్రగ్స్ సరఫరా నిత్యకృత్యమయ్యాయి. జగన్ పాలనలో 300 మంది బీసీలను హత్య చేశారు. ఎస్సీలపై 10,377 నేరాలు, మహిళలపై 89,875 నేరాలు జరిగాయి. 700 మంది టీడీపీ కార్యకర్తలను హత్య చేశారు. పోలీసులను చెప్పుచేతల్లో పెట్టుకుని వేలాది తప్పుడు కేసులు పెట్టారు. ప్రజాప్రతినిధులు, ప్రతిపక్ష నేతలు, న్యాయమూర్తులు, మీడియా ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఇలా ప్రతి ఒక్కరినీ వేధించి ముప్పుతిప్పలు పెట్టారు. ఇంతటి అరాచకం సృష్టించిన వైసీపీని మొన్నటి ఎన్నికల్లో ప్రజలు చావుదెబ్బకొట్టారు. కానీ అధికారకాంక్షతో అనునిత్యం రగిలిపోతున్న జగన్... రెండు నెలలు కూడా పూర్తిచేసుకోని ఎన్డీయే కూటమి ప్రభుత్వంపై నిత్యం అసత్యాలు, అబద్ధాలతో ఆరోపణలు చేస్తూ... రాజకీయ లబ్ధిపొందే ప్రయత్నం చేస్తున్నాడు. రాష్ట్రంలో ఎన్డీయే సర్కారు స్టేట్ టెర్రరిజాన్ని ప్రేరిపిస్తుందంటూ గల్లీ నుంచి ఢిల్లీ వరకు గావుకేకలు పెడుతూ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన కోరడం అతనిలోని మూర్ఖత్వానికి పరాకాష్ట' అని మోహనకృష్ణ పత్రికా ప్రకటనలో తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.

## గిరిజనుల అభివృద్ధి టీడీపీ ఎజెండా

**- టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు ఎం. ధారునాయక్**



**విజయవాడ (చైతన్యరథం):** గత వైసీపీ ప్రభుత్వంలో గిరిజన పుత్రులు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నారని, ఎస్టీ కార్పొరేషన్, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్, నిరుద్యోగ యువత నైపుణ్య శిక్షణ ఊసే లేదని టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు ఎం. ధారునాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గత వైసీపీ ప్రభుత్వం రోడ్ల నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం చేయడంతో ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో కనీసం రోడ్ల సౌకర్యం లేక... అక్కడ నివసించే గిరిజనులు అత్యవసర పరిస్థితుల్లో డోలీలు కట్టుకొని కొండలు,గుట్టలు దాటల్సిన దుస్థితి ఉందన్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గిరిపుత్రుల అభివృద్ధికి శ్రీకారం చుట్టూతూ... సరైన రహదారి నోచుకోని గ్రామాలకు కచ్చా రోడ్ల స్థానంలో తారు రోడ్లు నిర్మించారని తెలిపారు. కొండాకోనల్లో కష్టాలతో సహవాసం చేస్తున్న గిరిజనులకు మేలు చేసేలా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇటీవల పలుకీలక నిర్ణయాలు తీసుకున్నారని, వైసీపీ ప్రభుత్వంలో నిలిచిపోయిన సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు సిఎం చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. గిరిజన పుత్రులకు ఆరోగ్య భరోసా కల్పిస్తూ... రాష్ట్రవ్యాప్తంగా 543 గిరిజన పాఠశాలలు, ప్రీపోస్ట్ మెట్రిక్, వసతి గృహాలలో ఏఎన్ఎం సేవలు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. 2014 - 2019 మధ్య అమలై ఆ తర్వాత వైసీపీ ప్రభుత్వం నిలిపివేసిన ఆదివాసి గర్భిణీ వసతి గృహాల పునరుద్ధరణ, గిరిజన తాండలలో డోలి మోతలు కనిపించకూడదని అవసరమైన అన్నిచోట్లా ఫీడర్ అంబులెన్స్‌లను ఏర్పాటు చేయాల్సిందిగా ముఖ్యమంత్ర అదేశించారని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో గిరిజన యువతకు తోడ్పాటులేక మాదకద్రవ్యాల వంటి చెడు అలవాట్లకు బానిసై వారి జీవితాలు అగోచర్యంగా మారాయని, టీడీపీ ప్రభుత్వం గిరిజన యువతని సరైన మార్గంలో నడిపించటానికి గిరిజన యువత ఉపాధి కల్పనకు యూత్ ట్రైనింగ్ సెంటర్స్ లో నైపుణ్య శిక్షణ అందించనున్నారని తెలిపారు. అరకు లోయలో గిరిజనులు పడించే కాఫీ ఉత్పత్తులను టీ టైమ్ తరహాలో అరకు కాఫీని ఊరూర ప్రమోట్ చేయడానికి ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుందన్నారు. లంబసింగిలోని గిరిజన మ్యూజియంని త్వరగా పూర్తి చేయనున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో గిరిజనుల మీద దాడులు, దౌర్జన్యాలు, హత్యలు తప్ప గిరిజన పంచాయితీలో అభివృద్ధి అనే జాడలేదని, టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి సిఎం చంద్రబాబునాయుడు గిరిజన పంచాయితీలో అభివృద్ధికి మరియు గిరిజన యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా వారికి ఉద్యోగ అవకాశాలు కోసం నైపుణ్య శిక్షణ ఏర్పాటు చేసి గిరిజనుల అభివృద్ధి ఆసరాగా ఉంటున్నారని ధారునాయక్ కొనియాడారు.. గత వైకాపా ప్రభుత్వం లో జగన్ రెడ్డి కబ్జాలు చేయటం ,దోచుకొని, దాచుకోవటం తప్ప ఏరోజు కూడా గిరిజన సమస్యలను పట్టించుకోలేదన్నారు.

## పెన్షన్ దారులకు పెద్దన్నగా ముఖ్యమంత్రి చంద్రబాబు : కొమ్మాలపాటి



**పల్నాడు (చైతన్యరథం):** కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెద్దన్నగా ప్రతి నెల 1వ తేదీన ఇంటి వద్దకు పింఛన్లు అందించేందుకు శ్రీకారం చుట్టారని కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. ప్రభుత్వ అధికారులు, పార్టీల నాయకులు ఇంటింటికి తిరిగి పెన్షన్లు పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి నారా చంద్రబాబు నాయుడు ప్రజల కోసం అహర్నిశలు పాటుపడుతున్నారని శ్రీధర్ తెలిపారు.

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్య మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఇంటింటికి పింఛన్ అందించడంలో ఎటువంటి జాప్యం లేకుండా ఆదేశాలు ఇవ్వటం, పార్టీ క్యాడర్ అధికారులు సమన్వయంతో పని చేయటం పింఛన్ దారులకు నేరుగా అందించడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా గురువారం ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల లోపు అధికార యంత్రాంగంతో పాటు వార్డులలో వార్డు ప్రెసిడెంట్లు, పంచాయతీలలో పంచాయతీ ప్రెసిడెంట్లు ఇంటింటికి తిరిగి పెన్షన్లను లబ్ధిదారులకు అందజేయాల న్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పింఛన్ నగదు పెంచి లబ్ధిదారులకు అందిస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు కి దక్కుతుందన్నారు.

# ట్యాంక్లు నిర్మాణం చేసి కొండ ప్రాంత వాసులకు నీరందిస్తాం

- క్రీస్తురాజపురంలో ట్యాంక్ నిర్మాణం చేయిస్తాం
- 5వ డివిజన్ పర్యటనలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్



విజయవాడ తూర్పు (చైతన్యరథం): కొండప్రాంతాల్లో నీటి సమస్యను పరిష్కరించడానికి తెలుగుదేశం ప్రభుత్వం పక్కా ప్రణాళికతో ముందుకు వెళు తుందని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. క్రీస్తురాజపురంలో 2014-19 సంవత్సరంలో చేపట్టిన వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులను కేవలం రాజకీయ దురుద్దేశంతోనే వైఎస్సార్సీపీ నాయకులు అడ్డుకున్నారని ఆయన చెప్పారు. తూర్పు నియోజకవర్గ పరిధిలోని 5వ డివిజన్ క్రీస్తురాజపురం సుందరమ్మ వీధిలో కొండ ప్రాంతంలో తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ బుధవారం ఉదయం పర్యటించి కొండపై మంచినీటి సమస్య గురించి స్థానికులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ కొండ ప్రాంతంలో మంచినీటి సరఫరా గురించి తెలుగుదేశం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. కొండ దిగువ ఉన్న వారు విద్యుత్ మోటార్లు ఆన్ చేయడంతో కొండ పై ప్రాంతంలోని వారికి బక్కెట్లో నీరు పట్టుకోడానికి గంటల సమయం పడుతుందన్నారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే ఇక్కడ ఓవర్హెడ్ ట్యాంక్ నిర్మాణం చేసేందుకు నిధులు కేటాయించి పనులు కూడా మొదలు పెట్టామన్నారు. 2019 ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వచ్చిన వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఈ ట్యాంక్ నిర్మాణ పనులను నిలిపివేసిందన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్ప్లాన్ నిధులు ఉండి వుంటే ఇక్కడ ట్యాంక్ నిర్మాణ పనులు ఎప్పుడో పూర్తి అయ్యేవన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ ప్రకారం బడ్జెట్ నిధులలో 18 శాతం నిధులు ఎస్సీ, ఎస్టీల ప్రాంతాల్లో ఖర్చు చేయాల్సిందేనని చెప్పారు.. ఈ సబ్ప్లాన్ అమలులో ఉన్నప్పుడు ఎస్సీ, ఎస్టీ ప్రాంతాల్లో పనులు ఏమి చేయాలని వెతికి మరీ పూర్తి చేసేవారని చెప్పారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఆ సప్లైన్ను తీసివేసిందన్నారు. క్రీస్తురాజపురం ప్రధాన రహదారి నిర్మాణం కూడా తమ ప్రభుత్వ హయంలోనే నిర్మాణం చేశామని చెప్పారు. ఈ రహదారిపై బ్లాక్ టాప్ వేస్తే నాణ్యత ఎక్కువగా ఉంటుందని, గత ఐదు సంవత్సరాల కాలంలో ఐదు లక్షల వ్యయం అయ్యే పనిని కూడా వైఎస్సార్సీపీ ప్రభుత్వం చేయలేక పోయిందని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎస్సీ, ఎస్టీ సబ్ప్లాన్ పునఃప్రారంభంపై ఆలోచనలు చేస్తున్నారని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ చెప్పారు. కొండ ప్రాంతంలో మంచినీటి సమస్యను పరిష్కరించి, ఈ ప్రాంతంలో 24 మంచినీటి సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు

డివిజన్ అధ్యక్షులు నందిపాటి దేవానంద్ మాట్లాడుతూ.. ఐదో డివిజన్లోని రోడ్లు, నీటి సమస్యను పరిష్కరించడానికి అధికారులతో కలిసి పర్యటించడం చాలా సంతోషంగా ఉందన్నారు. నియోజకవర్గ ప్రజలు గద్దె రామమోహన్పై నమ్మకంతో ఎన్నికల్లో మూడో సారి 50 వేల ఓట్ల మెజార్టీతో గెలిపించారన్నారు. గతంలోనే ఇక్కడ ట్యాంక్ నిర్మాణ పనులు చేపట్టారని కేవలం రాజకీయ ఉద్దేశ్యంతోనే వైఎస్సార్సీపీ నాయకులు ట్యాంక్ నిర్మాణం చేయనివ్వకుండా అడ్డుకున్నారని చెప్పారు. ఐదో డివిజన్లోని సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరిస్తున్న ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ కు ఐదో డివిజన్ టీడీపీ కమిటీ తరుపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ముమ్మనేని ప్రసాద్, ఇ.ఇ సామ్రాజ్యం, పొలవలస కోటి, కోడూరు సుబ్ర మణ్యం, షేక్, ఫరీద్, దోమకొండ రవి, రాచమళ్ళ ఆంజనేయులు, గద్దె రమేష్, నర్రా సుబ్బారావు, ఏసుపోగు మోజేస్, మాచర్ల ఆనంద్, సిద్దెల వివేక్, దండమూడి సన్నిధి, లవంగి మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశంతోనే పేదవాడి సొంతింటి కల సాధ్యం !

## - మాజీమంత్రి నెట్టెం రఘురామ్ వెల్లడి



జగ్గయ్యపేట (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీతోనే పేదవాడి సొంతింటి కల సాధ్యమని మాజీమంత్రి నెట్టెం రఘురామ్ వెల్లడించారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో జరిగిన ఆర్థిక విధ్వంసంతో ప్రస్తుతం రాష్ట్ర ఖజానా మొత్తం ఖాళీ అయిందని, ఏ శాఖలో చూసినా అప్పులే తప్ప ఆదాయం లేదన్నారు. ముఖ్యమంత్రి గా బాధ్యతలు చేపట్టిన తొలి రోజు నుంచి నారా చంద్రబాబునాయుడు తన ఎన్నికల హామీలపై ప్రధానంగా దృష్టి సారించారని, అందులో భాగంగానే హౌస్ ఫర్ ఆల్ అనే నినాదంతో ముందుకు పోతుందన్నారు. నాడు 2014లో ప్రతి పేదవాడికి ఇళ్లు కట్టించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు పీఎంఏవై కింద కేంద్ర వాటా రూ.1.80 లక్షలతో పాటు రాష్ట్ర వాటాగా గ్రామీణ ప్రాంతాల వారికి రూ.50 వేలు, పట్టణ ప్రాంతాల వారికి రూ.1 లక్ష సాయం అందించారు. తద్వారా 12 లక్షల మందికి లబ్ధి చేకూరింది. కానీ 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం పేదల కలలపై నీళ్లు పోసింది. పేదలందరికీ ఇళ్లు కట్టిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి పట్టాలు మాత్రమే ఇస్తాం... ఇళ్లు మీరే కట్టుకోవాలని మాట తప్పింది. కేంద్ర సాయం రూ.1.80 లక్షలు తప్ప పేదల ఇంటి నిర్మాణానికి గత ప్రభుత్వం ఇచ్చింది శూన్యమన్నారు. ఒక్క పట్టణ ప్రాంత లబ్ధిదారులకు ఉపాధి హామీ పథకం కింద రూ.30 వేలు అందించి చేతులు దులుపేసుకున్నారు.దాంతోపాటు కేంద్ర గృహ నిర్మాణాల కోసం ఇచ్చిన రూ.5 వేల కోట్లను కూడా దారి మళ్లించారు.

ఇళ్ళస్థలాలకు పట్టణాల్లో 1.5 సెంటు. గ్రామాలలో 2 సెట్లు టీడీపీ ఇవ్వగా దాన్ని జగన్ రెడ్డి సెంటుకే కుదించారని మండిపడ్డారు. తిరిగి తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడడంతో పేదల ఆశలు తిరిగి చిగురించాయని, పేదవాడి ఆశల మేరకే చంద్రబాబు ప్రభుత్వం ఇళ్ల స్థలాలు లేని వారికి గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు అందజేయనున్నట్లు తెలిపారు. సొంత స్థలం ఉండి ఇళ్లు నిర్మించుకోలేని వారికి కూడా రాష్ట్ర ప్రభుత్వం సాయం చేయనుందని, మధ్య తరగతి వారి కోసం రూ.4 లక్షలు ఇంటి నిర్మాణానికి అందజేయనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం వాటా 40% (రూ.1.50 లక్షలు) కాగా కేంద్ర ప్రభుత్వం వాటా 60%(రూ.2.50 లక్షలు) గా ఉందన్నారు. ఇళ్ల నిర్మాణంలో పేదలు ఇబ్బందులు పడకూడదనే సదుద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ నిర్ణయం తీసుకన్నారని, జర్నలిస్టులకు కూడా ఎన్డీయే ప్రభుత్వమే ఇళ్లు కట్టించి ఇవ్వనుందని రఘురామ్ తెలిపారు.

# జగన్రెడ్డి ఆర్భాటం కోసం ప్రజా సొమ్మును నాశనం చేస్తారా?

## - చెత్త తరలించే ఎలక్ట్రిక్ ఆటో వాహనాలను పాడుబెట్టటంపై ఎమ్మెల్యే గళ్ళా మాధవీ తీవ్ర ఆగ్రహం



గుంటూరు (చైతన్యరథం): నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నడిచే తడి, పొడి చెత్తలను తరలించే ఎలక్ట్రిక్ ఆటో వాహనాలను నగరపాలక సంస్థ వెహికల్ షెడ్ను బుధవారం 21వ డివిజన్ పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి పరిశీలించారు. ఈ సందర్భముగా 100కు పైగా కొత్త ఎలక్ట్రికల్ ఆటోలు వైసీపీ రంగులతో నిర్వహణ లేక తప్పుబట్టి ఉండటాన్ని గమనించిన ఎమ్మెల్యే... వాటి గురించి ఆరా తీశారు. మొత్తం 220 కొత్త ఎలక్ట్రికల్ ఆటోలు కొనుగోలు చేసారని, 60ఆటోలు గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో తిరుగుతున్నాయని తెలిపారు. మిగిలిన వాటిలో రిపేర్కు వచ్చాయని, తెలుపగా స్థానిక నేతలు, ప్రజలు కొందరూ మాట్లాడుతూ... అప్పటి ముఖ్యమంత్రి జగన్ రెడ్డి చేతుల మీదుగా 150 ఆటోలను ప్రారంభించేందుకు అప్పట్లో ఏర్పాటు చేసారని అది కూడా కుదరక పోవటంతో వీటిని షెడ్డులకే పరిమితం చేసారని తెలిపారు. అనంతరం గళ్ళా మాధవి అధికారులతో మాట్లాడుతూ... నగరంలో పారిశుధ్యం అధ్వానంగా ఉందని, అధికారులను అడిగితే, కావాల్సినన్ని యంత్రాలు అందుబాటులో లేవని తెప్పించుకుంటామని చెబుతున్నారు. మరోవైపు ఉన్న యంత్రాలను సక్రమంగా వినియోగించుకోకుండా పాడుబెట్టడం సమంజసం కాదని, ఎలక్ట్రికల్ వాహనాలు వాడకుండా వదిలేస్తే బ్యాటరీలు పాడయిపోయే ప్రమాదం ఉందన్నారు. నిరుపయోగంగా పడిఉన్న వాటికి మరమ్మత్తులు చేయించి వీలైనంత త్వరలోనే వినియోగంలోకి తీసుకొని రావాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి కోరారు.

# అభివృద్ధి పనులకు కోటంరెడ్డి శ్రీధర్రెడ్డి శ్రీకారం

## - చింతారెడ్డిపాలెం గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైన్ల పనులకు శంకుస్థాపన



నెల్లూరు రూరల్ (చైతన్యరథం) : నియోజకవర్గ పరిధిలోని 12వ డివిజన్, చింతారెడ్డిపాలెంలో టీడీపీ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. రూ.50 లక్షల నిధులతో గ్రామంలోని సీసీ రోడ్లు, డ్రైన్ల పనులకు బుధవారం శంకుస్థాపన చేశారు. పనులు వేగవంతంగా చేపట్టాలని, అత్యంత నాణ్యతా ప్రమాణాలతో పనులు చేయాలని అధికారులకు కోటంరెడ్డి శ్రీధర్రెడ్డి సూచించారు. అనంతరం గ్రామంలో పర్యటించిన ఆయన స్థానికుల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి శ్రీధర్రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... నాడు ఎన్నికల హామీల్లో భాగంగా నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగిందని, చింతారెడ్డిపాలెంలో రూ.50 లక్షలతో చేపట్టిన పనులకు శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందన్నారు. గ్రామానికి భవిష్యత్తులో ఇంతకంటే ఎక్కువగానే నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తామన్నారు. మొన్నటి ఎన్నికల్లో చింతారెడ్డిపాలెం గ్రామ ప్రజలు నన్ను అక్కున చేర్చుకున్నారని, ఇంతటి భారీ మెజారిటీ లభించడానికి కూడా ఈ గ్రామ ప్రజలు చూపించిన సహకారమేనన్నారు.

నా గెలుపుకంటే ఎక్కువ సంతోషాన్నిచ్చింది కూడా చింతారెడ్డిపాలెం గ్రామంలో నాకు మెజారిటీ రావడమేనన్నారు. అందరికి అన్ని విధాలుగా అందుబాటులో ఉంటూ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని కోటంరెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కార్యకర్తలు అబ్రహం, మలాకి, తనూజ, ఏసయ్య,యెహెూషువ, రాజేష్, జశ్వంత్, డ్యానీ, ఆంటోనీ, సుమంత్, నాని, ప్రేమ్, వెంకటేష్, వంశీ, నంద కుమార్, సువర్ణ, సుమంత్, క్రాంతి కుమార్, స్టాలిన్, సిసింద్రీ తదితరులు పాల్గొన్నారు.

# రైతు కళ్ళల్లో ఆనందం చూడటమే మా ప్రభుత్వ ధ్యేయం

**- సాగునీరు విడుదల చేసిన మంత్రి గుమ్మడి సంధ్యారాణి**



**బొబ్బిలి (చైతన్యరథం):** రైతు కళ్ళల్లో ఆనందం చూడటమే మా ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర గిరిజన, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి వ్యాఖ్యానించారు. బుధవారం వెంగళారాయసాగర్ నుంచి కాలువలకు సాగు నీటిని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి, పార్వతీపురం ఎమ్మెల్యేలు బేబి నాయన, విజయచంద్ర తదితరులు పాల్గొన్నారు. పంట పొలాలకు సాగునీరు పుష్కలంగా అందించాలనే ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి రంగంపై ప్రధానంగా దృష్టిసారించిందన్నారు. వైసీపీ ఐదేళ్ళ పాలనలో సాగునీటి ప్రాజెక్టుల్లో అంతులేని అవినీతి చోటుచేసుకుందని, పోలవరం ప్రాజెక్టును జగన్ గాలికొదిలేశారని మండిపడ్డారు. రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణను సైతం జగన్ ప్రభుత్వం పట్టించుకోలేదని ఫలితంగా కడప జిల్లాలో అన్నమయ్య డ్యామ్ పూర్తిగా కొట్టుకుపోయిందన్నారు. పోలమాంబ అమ్మవారి దయతో చంద్రబాబుతో మాట్లాడి, జైకా నిధులు రప్పించి, పనులు పూర్తి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. గత వైసీపీ ప్రభుత్వం జైకా నిధులు దారిమళ్లించి రైతులకు అన్యాయం చేసిందని మంత్రి సంధ్యారాణి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నీటిపారుదల అధికారులు, ఎన్డీయే కూటమి నేతలు పాల్గొన్నారు.

# ఉస్తేపల్లి, కాసరబాద స్కీం ల ప్రారంభించి నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ (చైతన్యరథం):** నియోజకవర్గం చందర్లపాడు మండలంలోని ఉస్తేపల్లి, కాసరబాద పంపింగ్ స్కీం ల నుండి నీటిని విడుదల చేశారు. ముందుగా ఎత్తిపోతల పథకాల వద్దకు చేరుకున్న ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కు ఇరిగేషన్ అధికారులు, గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం కృష్ణా నీటికి హారతి ఇచ్చి పంపులను ప్రారంభించారు. ముందుగా కృష్ణానదికి పూజలు చేశారు.
ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత ఐదేళ్ల నుంచి వైసీపీ పాలనలో ఎత్తిపోతల పథకాలన్నీ పనిచేయకుండా పోయాయని, మళ్లీ టీడీపీ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వీటికి మరమ్మతులు చేసి నీటిని విడుదల చేయడం జరుగుతోందన్నారు. ప్రతీ ఎకరాకు సాగునీరు అందించడమే ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందన్నారు. వానా కాలం సాగుకు రైతులు సిద్ధమయ్యారని, వారికి ఎలాంటి ఇబ్బందులూ కలుగకుండా సరైన సమయంలో నీటిని విడుదల చేస్తున్నట్లు తెలిపారు. వేదాద్రి కంచల ఎత్తిపోతల పథకం మరమ్మత్తు పనులను త్వరితగతిన పూర్తి చేసి రైతులకు అంకితం ఇచ్చే విధంగా కార్యాచరణలు రూపొందిస్తామన్నారు. దాములూరు - వైకుంఠపురం పనులను చంద్రబాబు నాయుడుకి ఆలోచనలో ఉన్నట్లు తెలియజేశారు. 1వ తేదీన ఉదయం 5–30 గంటలకు గ్రామస్థాయిలో కూటమి నేతలు, అధికార సిబ్బంది క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉండి 6 గంటలకే పెన్షన్ మొత్తాన్ని లబ్దిదారులకు పంపిణీ చేయాలన్నారు. అంతకుముందు బొబ్బిళ్ళపాడు చెరువు కాలువ పూడిక తీతా పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మండల పార్టీ నేతలు, పెద్ద ఎత్తున రైతన్నలు పాల్గొన్నారు.

# ఇల్లు లేని ప్రతి పేద వాడికి ఇల్లు ఇస్తాం

- **మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్**



**అరకు (చైతన్యరథం):** పేదవాడి సొంత ఇంటి కల తెలుగు దేశం పార్టీ కే సాధ్యమని మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నియోజక వర్గం లో మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి, అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ విలేఖర్లతో మాట్లాడుతూ.. పేదవాని సొంత ఇంటి కలను నేరవేర్చడం చంద్రబాబుకే సాధ్యమని... తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చే సరికి ప్రభుత్వం ఖజానాలో పైసా లేదు. ఏ శాఖలో చూసినా అప్పులే కనపడుతున్నాయి తప్ప ఆదాయ వనరులు ఏమి లేవన్నారు. బాధ్యతలు చేపట్టిన మొదటి రోజే కీలకమైన ఐదు హామీలు అమలుకై ఐదు ఫైళ్లపై ముఖ్యమంత్రి చంద్రబాబు సంతకం చేశారు. వేలాదిమంది నిరుద్యోగులు, రైతులు, 65 లక్షల మంది పింఛనుదారులు, యువత, పేదలకు లబ్ది చేకూరుతుందన్నారు. ఇలా ఇచ్చిన హామీలను ఒక్కక్కటిగా నెరవేర్చుకుంటూ పోతున్న ఎన్డీఏ సర్కార్ ఇప్పుడు మరో కీలక నిర్ణయం తీసుకుంది. హౌసింగ్ ఫర్ ఆల్ అనే నినాదంతో చంద్రన్న ప్రభుత్వం ముందుకు సాగుతుంది.

పేదవాడి ఆశల మేరకే చంద్రబాబు ప్రభుత్వం ఇళ్ళ స్థలాలు లేని వారికి గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు అందజేయనున్నట్లు తెలిపారు. సొంత స్థలం ఉండి ఇళ్లు నిర్మించుకోలేని వారికి కూడా రాష్ట్ర ప్రభుత్వం సాయం చేయనుంది. పేద మధ్య తరగతి వారి కోసం రూ.4 లక్షలు ఇంటి నిర్మాణానికి అందజేయనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం వాటా 40% (రూ.1.50 లక్షలు) కాగా కేంద్ర ప్రభుత్వం వాటా 60% (రూ.2.50 లక్షలు) గా ఉంది. ఇళ్ల నిర్మాణంలో పేదలు ఇబ్బందులు పడకూడదనే సదుద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ నిర్ణయం తీసుకన్నారు. వాటితో పాటు జర్నలిస్టులకు కూడా ఎన్డీఏ ప్రభుత్వం ఇళ్లు కట్టించి ఇవ్వనుంది. గత ప్రభుత్వం హాయంలో ఇళ్ల పట్టా వచ్చి ఇళ్లు నిర్మించుకోలేని స్థితిలో ఉన్న వారికి పీఎంఏవై 2.0 పథకం వర్తించదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ తో పాటు అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి బాకురు, సర్పంచ్ వెంకట రమణ రాజు ,స్టేట్ ఎస్టీ సెల్ కార్యదర్శి సుబ్బారావు, హుకుంపేట మండల ప్రధాన కార్యదర్శి సూర్యకాంతం, దారెల సర్పంచ్ పాంగి పాండు రంగ స్వామి, శోభకోట సర్పంచ్ శశి భూషణ్ నాయుడు, పెదబయలు మండల మహిళా అధ్యక్షురాలు మహేశ్వరి, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నరసరావుపేటలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్

- **300 మంది సిబ్బందితో వార్డుల్లో సమస్యల పై దండయాత్ర**
- **సమస్యల్లేని వార్డులు లక్ష్యంగా సిల్ట్ తొలగింపు,యాంటీ లార్వా స్ప్రేయింగ్**
- **స్వయంగా రంగంలోకి దిగి పనులు చేసిన ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు**



**నరసరావుపేట (చైతన్యరథం):** సమస్యల్ని దగ్గరుండి చూసిన వారికే దాని లోతు తెలుస్తుందని నరసరావుపేట ఎమ్మెల్యే డా.చదలవాడ అరవింద బాబు నిరూపించారు. నియోజకవర్గ చరిత్రలో తొలిసారిగా ప్రజా ప్రతినిధిగా ఉన్న వ్యక్తి మురుగు కాలువల్లో దిగారు. డీ సిల్టేషన్ కార్యక్రమంలో భాగంగా కాలువ ల్లోని మురుగు తొలగించారు. బ్లీచింగ్ చల్లారు. యాంటీ లార్వా స్ప్రేయింగ్, ఫాగింగ్ నిర్వహిం చారు. మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు పట్టణంలోని 1వ వార్డు నుండి 5వ వార్డు పరిధిలోని చంద్రబాబు నాయుడు కాలనీ,ఐలా బజార్, నిమ్మతోట, పనసతోట, క్రిష్టియన్ పాలెం పరిధిలో 300 మంది శానిటేషన్ సిబ్బందితో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు. వ్యాధి రావడం కంటే.. రాకుండా చూసు కోవడమే ముఖ్యమన్నారు. గతంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు దోమలపై దండయాత్ర పేరుతో వ్యాధుల నివారణకు ప్రత్యేక చొరవ చూపారు. తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి ఆ పథకాన్ని కొనసా గించకపోగా, హేలన చేసి నిలిపివేశారు. ఫలితంగా వ్యాధులు వ్యాపించి, ప్రజలు అవస్థలు పడ్డారు. దోమలు భరించలేక ముప్పుతిప్పలు అనుభ వించారు. కానీ నేడు మరోసారి చంద్రబాబు స్ఫూర్తితో క్షేత్రస్థాయిలో దోమ లపై దండయాత్ర చేసేందుకు సిద్ధమయ్యామన్నారు. మురుగు అనేది లేకుం డా చేసి చూపిస్తామన్నారు. వ్యాధుల నివారణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే చదలవాడ అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిప ల్ కమిషనర్ సి రవిచంద్ర రెడ్డి, మున్సిపల్ ఇంజనీర్ బి కనకారావు, శానిటేషన్ ఇన్స్పెక్టర్ రామకోటయ్య, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్లు రాజు మరియు నాయక్, వార్డు సచివాలయం సెక్రటరీలు టీడీపీ నాయకులు కొట్ట కిరణ్, క్రాంతి పాల్గొన్నారు.

# మా కార్యకర్తల జోలికి వస్తే సహించే ప్రసక్తి లేదు

**- మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాత హెచ్చరిక**



**డోన్ (చైతన్యరథం):** ప్యాపిలి మండలం పోదట్టి గ్రామంలో గత కొద్దిరోజుల కిందట వైసీపీ నాయకుల దాడిలో గాయపడిన టీడీపీ నాయకులు నారాయణను డోన్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాత, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వై.నాగేశ్వరరావు యాదవ్‌తో కలిసి పరామర్శించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటానని ఆమె హామీ ఇచ్చారు. ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన 40 రోజులలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, ఈ విషయం తెలియక వైసీపీ నాయకులు ఇష్టమొచ్చినట్లు మాట్లాడటం దారుణమన్నారు. ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్ అండ్ కో 60 రోజులు కూడా నిండని ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం దుర్మార్గమన్నారు. గడిచిన ఐదేళ్లలో డోన్ నియోజకవర్గాన్ని బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి దోచుకున్నారని మండిపడ్డారు. ఎన్డీయే పరిపాలనలో రాష్ట్రాభివృద్ధి సాధ్యమని, తొందరలోనే డోన్ నియోజకవర్గంలో అన్ని చెరువులను నింపే కార్యక్రమం పూర్తి చేస్తామన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా మేము అండగా ఉంటామని కార్యకర్తలకు భరోసాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పొదొడ్డి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, మండల నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వంపై విషం చిమ్ముతున్న జగన్మోహన్ రెడ్డి

**- జరుగుతున్న మేలును చూసి ఓర్వలేకనే వైసీపీ నేతల విమర్శలు - టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్**

**విజయవాడ (చైతన్యరథం):** రాష్ట్రంలో జరుగుతున్న మేలును చూసి ఓర్వలేకనే రాష్ట్ర ప్రభుత్వంపై వైసీపీ నాయకుడు జగన్మోహన్‌రెడ్డి విషం చిమ్ముతున్నారని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్న వారిని భయభ్రాంతులకు గురిచేయడమే లక్ష్యంగా గల్లీ నుంచి ఢిల్లీ వరకు గావు కేకలు పెడుతూ రాష్ట్రంలో స్టేట్ టెర్రరిజం నడుస్తుందంటూ విషప్రచారం చేయడం దుర్మార్గమన్నారు. అమరావతి రాజధాని పనులు అతివేగంగా దూసుకుపోతుంటే చూసి ఓర్వలేక జగన్ విష ప్రచారం మొదలుపెట్టాడని మండిపడ్డారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలకు జరుగుతున్న మేలు, అభివృద్ధికి పడుతున్న అడుగులను చూసి ఓర్వలేక... శవాలను తినే రాబందులు వచ్చినట్లు శవరాజకీయం కోసం జగన్‌రెడ్డి వినుకొండకు వెళ్లాడని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో 36 రాజకీయ హత్యలు జరిగాయని తప్పుడు ప్రచారం చేస్తున్న జగన్‌రెడ్డి దమ్ముంటే ఆ వివరాలను ప్రభుత్వానికి ఇవ్వాలని సవాల్ చేశారు. వైసీపీ కార్యకర్తలు చనిపోతే మరి పరామర్శకు జగన్‌రెడ్డి ఎందుకు వెళ్లలేదని ఆయన విమర్శించారు. జగన్ కాకిలెక్కలు చెబుతూ.. ప్రభుత్వంపై కారుకూతలు కూస్తే ప్రజలు ఇంకా నమ్మేస్తారని జగన్‌రెడ్డి అనుకుంటున్నాడేమో... జగన్‌రెడ్డి గల్లీలో ధర్నా చేసినా ఢిల్లీలో ధర్నాలు చేసినా ఈ ఫేక్ జగన్ రెడ్డి అబద్దాలు కోరని ప్రపంచం అంతా కోడై కూస్తోందని పాతర్ల రమేష్ మండిపడ్డారు.